



# ఆకాంక్ష

T/TG/2024/0523/7229/1544
తెలుగు సంచలన దిన పత్రిక




పబ్లిష్ : తెలంగాణ శుక్రవారం 04 -06-2025 సంపుటి : 01 సంచిక :177 ఎడిటర్ : పెనుగొండ సతీష్ పేజీలు : 08 వెల : 05 రూ /-

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham,nijambad, rajana sirisilla



# స్థానిక ఎన్నికలకు కేబినేట్ ఆమోదం

సీఎం రేవంత్ రెడ్డి



## నెలాఖరులోగా లేదా జూలైలో స్థానిక ఎన్నికల నిర్వహణ

## ములుగులో పామాయిల్ ఫ్యాక్టరీకి 12 ఎకరాల భూమి

- ఉద్యోగుల డిఎ తదితర డిమాండ్లపై సానుకూలత
- కేబినేట్‌లో పలు అంశాలపై సుదీర్ఘ చర్చలు

హైదరాబాద్,జూన్5(ఆకాంక్ష ):

స్థానిక సంస్థల ఎన్నికలు త్వరగానే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెలాఖరులోగా లేదా జూలైఓ ఎన్నికల నిర్వహణపై కసరత్తు చేసారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రిమండలితో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. కేబినెట్‌లో ప్రధానంగా లోకల్ బాడీ ఎన్నికలపై కీలక నిర్ణయం

మిగతాది 2 లో...

# చెత్త, ముళ్ల పొదల్లో పసికందులను పడేయడం దారుణం

## వారికోసం అక్కడక్కడా ఊయలలుఏర్పాటు చేసే యోచన

## మహిళా స్వచ్ఛంద సంస్థలతో త్వరలో సమావేశం

## మేధోమధన సదస్సులో మంత్రి సీతక్క వెల్లడి



హైదరాబాద్,జూన్5(ఆకాంక్ష ):

త్వరలో మహిళల హక్కుల మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించి మహిళ భద్రత కోసం పటిష్ట విధానాలను రూపొందిస్తామని మంత్రి సీతక్క తెలిపారు. చాలా చోట్ల ముళ్ళ పొదల్లో, చెత్తకుప్పల్లో అప్పుడే పుట్టిన బిడ్డలను వదిలేసి వెళు తున్నారని.. చీమలు, కుక్కలు, చెత్త, ముండ్ల మధ్య శిశువుల ప్రాణాలు పోతున్నాయన్నారు. దీన్ని నివారించేందుకు వీలున్న చోట ఊయలలను ఏర్పాటు చేస్తామన్నారు. బిడ్డలను పారేయకుండా.. ఆ ఊయలలో వదిలేస్తే వారి బాధ్యతను తామే స్వీకరిస్తామని అన్నారు. మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నో కొత్త ఆలోచనలకు మేధో మధన సదస్సు ప్రాణం పోసిందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. రెండు రోజుల పాటు- జరిగిన మేధో మధన సదస్సు ముగింపు సభలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. మేధో మధన సదస్సు విజయవంతం అయ్యిందని.. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాల్లో ఇలాంటి సదస్సులు నిర్వహించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చున్నారు. ఈ సదస్సులో మహిళా శిశు సంక్షేమంపై పనిచేస్తున్న స్వచ్ఛంద

మిగతాది 2 లో...

# ఆదర్శంగా తెలంగాణ అభివృద్ధి

## రైతులకు అండగా రేవంత్ సర్కార్



కామారెడ్డి,జూన్5(ఆకాంక్ష ):

ముఖ్యమంత్రి రేంవత్ రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ప్రభుత్వం సలహాదారు, మాజీమంత్రి షబ్బీర్ అలీ అన్నారు. తెలంగాన అభివృద్ధి ఇప్పుడు దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పనితీరు దేశానికి ఆదర్శమని, ఇతర రాష్ట్రాల వారు తెలంగాణను ఆధ్యయనం చేస్తున్నారని తెలిపారు. తెలంగాణలో అందిస్తున్న పథకాలు, ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో ఎందుకు లేవో సమాధానం చెప్పాలన్నారు. గాలి మాటలు చెప్పే వారికి గట్టి సమాధానం ఇవ్వాలని అన్నారు. ప్రజలు ఆలోచించి.. మంచి పనిచేసే వారికి మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో నీటి,

మిగతాది 2 లో...

# అయోధ్యలో మరో అద్భుత ఘట్టం ఆవిష్కరణ

## రామ దర్బార్ విగ్రహాలకు వేదోక్తంగా ప్రాణప్రతిష్ట



అయోధ్య,జూన్5(ఆకాంక్ష ):

ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామాలయంలో గురువారం మరో అద్భుతం చోటుచేసుకుంది. అంగరంగ వైభవంగా రామమందిర మొదటి అంతస్థులో రామ దర్బార్ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ హాజరయ్యారు. వేద మంత్రోచ్చారణ, హవనంతో రామ దర్బార్ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో శ్రీరామ జన్మభూమి సముదాయంలో రాజారామ్, ఇతర దేవతలను ప్రతిష్టించారు. గతేడాది జనవరిలో జరిగిన మొదటి ప్రాణ ప్రతిష్ఠ తర్వాత జరిగిన రెండవ కార్యక్రమం ఇది. మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుక జూన్ 3న ప్రారంభమైంది.

మిగతాది 2 లో...

# 25 కోట్లమందిని పేదరికం నుంచి బయటపడేశాం

- ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎన్‌డిఎ కృషి
- ఎక్స్ వేదికగా ప్రధాని మోడీ వెల్లడి



న్యూఢిల్లీ,జూన్5(ఆకాంక్ష ):

పేద ప్రజల సంక్షేమానికి ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ గురువారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వెల్లడించారు. ప్రజలను పేదరికం నుంచి

మిగతాది 2 లో...

# ప్రకృతిని కాపాడుకుంటేనే మనుగడ

## పర్యావరణ పరిరక్షణకు ప్రజలంతా ముందుకు రావాలి

- అదే మనలను కాపాడుతుంది
- సిఎం రేవంత్ రెడ్డి పిలుపు



హైదరాబాద్,జూన్5(ఆకాంక్ష ):

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకురావాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన సీఎం కార్యాలయం తరపున ఒక ప్రత్యేక సందేశాన్ని విడుదల చేశారు. ప్రకృతిని మనం కాపాడితే, అదే మనల్ని కాపాడుతుందని సీఎం స్పష్టంగా

మిగతాది 2 లో...

# నేటి నుంచి కాళేశ్వరం కమిషన్ విచారణ

- నేటి విచారణకు హాజరు కానున్న ఎంపి ఈటెల
- 9న హరీష్ రావు, 11న కెసిఆర్ విచారణకు హాజరు

హైదరాబాద్,జూన్5(ఆకాంక్ష ):

తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ విచారణను వేగవంతం చేసింది. ఈ క్రమంలోనే రాజకీయ నాయకులకు కూడా నోటీసులు ఇచ్చింది. వీరిని విచారించేందుకు గురువారం

మిగతాది 2 లో...



# ఆదర్శంగా తెలంగాణ అభివృద్ధి

కరెంట్ కొరత లేదని స్పష్టం చేశారు. రైతు లేనిదే రాజ్యం లేదని, రైతు పంట పండిస్తేనే కడుపునిండా తిని బతుకుతామని, అలాంటి రైతును కాపాడుకోవాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి సంకల్పమని షబ్బీర్ అలీ అన్నారు. సాగునీరు, ఉచిత కరెంటు, పంట పెట్టుబడి సాయం, ధాన్యం కొనుగోలు కేంద్రాలతో మద్దతు ధర అందిస్తున్నది తెలంగాణ ప్రభుత్వమని, రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఏకైక సీఎం రేవంత్ వివరించారు. రైతులు పండించిన ధాన్యం కొనుగోలుకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారని రైతులను బతికించాలనే ఉద్దేశంతో పూర్తిస్థాయిలో ధాన్యాన్ని కొనుగోలు చేసి ఆదుకున్నారని కొనియాడారు.

## అయోధ్యలో మరో అద్భుత ఘట్టం ఆవిష్కరణ

జూన్ 5న ముగింపు వేడుకతో ముగుస్తుంది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఆంజనేయ సేవా ట్రస్ట్ నిర్వహించింది. రామాలయంలోని మొదటి అంతస్తులో రామ దర్బార్ విగ్రహాలకు (రాముడు, సీత, లక్ష్మణుడు, హనుమంతుడు) ప్రాణ ప్రతిష్ఠతో పాటు మరో ఏడు దేవాలయాల్లో విగ్రహాల ప్రతిష్ఠ జరిగింది. ఈ ప్రాణ ప్రతిష్ఠ ఆచారాన్ని చందౌలి జిల్లాకు చెందిన ప్రసిద్ధ పండిట్ జైప్రకాష్ నేతృత్వంలో 101 మంది వేద ఆచార్యులు నిర్వహించారు.

## 25 కోట్లమందిని పేదరికం నుంచి బయటపడేశాం

బయట పడేయటానికి, వారు స్వయంసమృద్ధి సాధించేందుకు ఎన్‌డీఏ దశాబ్ద కాలంగా సాగిన పాలనలో పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొన్నట్లు తెలియచేశారు. 25 కోట్ల మందికి పైగా పేదరికం నుంచి బయట పడ్డారని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ గౌరవంగా జీవించడానికి వీలుగా.. సమ్మిళిత, స్వయంసమృద్ధి భారత్‌ను తయారుచేసేందుకు ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తాము ప్రవేశపెట్టిన అన్ని పథకాలు పేదల జీవితాలను మార్చాయన్నారు. పీఎం ఆవాస్ యోజన, పీఎం ఉజ్వల యోజన, జన్‌ధన్, ఆయుష్మాన్ భారత్ వంటివి ప్రజలకు ఇళ్లు, స్వచ్ఛమైన ఇంధనం, బ్యాంకింగ్, హెల్త్‌కేర్, గ్రామాల్లో మౌలిక వసతులను కల్పించాయి. మోదీ సర్కార్ 3.0 ఏర్పడి జూన్ 9 నాటికి ఏడాది పూర్తి కానుంది. దీంతో ఆయన 11 ఏళ్లపాటు నిరంతరాయంగా ప్రధాని పదవిలో కొనసాగినట్లవుతుంది. ఈసందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన మంత్రివర్గ సమావేశంలో మోదీ మాట్లాడుతూ.. ఉన్నతమైన లక్ష్యాలు నిర్దేశిరచుకొని.. వాటిని సాధించేందుకు ఉత్సాహంగా పనిచేయాలని సహచరులకు సూచించారు. ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

## ప్రకృతిని కాపాడుకుంటేనే మనుగడ

తెలిపారు. ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవం థీమ్ ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణగా ఉన్న నేపథ్యంలో, ప్రజలందరూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించే దిశగా కృషి చేయాలని, దానికి సంబంధించి ప్రతిజ్ఞ చేయాలని సీఎం కోరారు. సహజ వనరుల సంరక్షణకు ప్రతిసారీ ప్రభుత్వం కట్టు-బడి ఉంటుందని, రాబోయే తరాల కోసం ఈ వనరులను నిలుపుదల చేయాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. ఈ సందర్భంగా అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కూడా ఓ ప్రకటనను విడుదల చేశారు. చెట్లను పెంచాలి, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి. మన ఆరోగ్యం కోసం కాదు, మన భవిష్యత్ తరాల భద్రత కోసమూ పర్యావరణాన్ని కాపాడాలని అంటూ ఆమె పిలుపునిచ్చారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న వేళ, రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా వన మహోత్సవం నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. గత ఏడాది అనుభవాల నేపథ్యంలో, ఈసారి మరింత విస్తృతంగా చెట్ల నాటే కార్యక్రమాలను చేపట్టేందుకు మంత్రి సురేఖ అధికారులకు స్పష్టమైన మార్గనిర్దేశం చేశారు.

# నేటి నుంచి కాళేశ్వరం కమిషన్ విచారణ

కాళేశ్వరం కమిషన్ హైదరాబాద్ కు చేరుకుంది. విచారణలో భాగంగా శుక్రవారం బిజెపి ఎంపి ఈటల రాజేందర్ ను ప్రశ్నించనుంది. తర్వాత ఈనెల 9న బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్‌రావు.. 11న మాజి సిఎం కెసిఆర్ ను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారించనుంది. కాళేశ్వరం ప్రాజెక్టు రూపకల్పన నుంచి ప్రారంభోత్సవం వరకు జరిగిన అన్ని అంశాలపై ప్రశ్నల వర్షం కురుపించనుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతలోపాలు, అవినీతి ఆరోపణలపై జస్టిస్ పిసి ఘోష్ నేతృత్వంలోని కాళేశ్వరం కమిషన్ శుక్రవారం నుంచి రాజకీయ ప్రతినిధులను విచారించనున్నది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో లోపాలు, డిజైన్, నాణ్యత ప్రమాణాలు, ఆర్థిక అంశాలు వంటి వాటిపై కమిషన్ ఇప్పటికే నీటిపారుదల శాఖ ఇంజినీర్లను, రిటైర్డ్ ఇంజినీర్లను, నిర్మాణ సంస్థల ప్రతినిధుల నుంచి అఫిడవిట్లను స్వీకరించి వాటి ఆధారంగా జస్టిస్ పిసి ఘోష్ క్రాస్ ఎగ్జామినేషన్ చేసిన సంగతి తెలిసిందే. విచారణలో భాగంగా కంట్రోలర్ అండ్ అడిటర్ జనరల్(కాగ్), నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ-(ఎన్‌డిఎస్ఎ) నివేదికలను కూడా కమిషన్ పరిగణలోకి తీసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఆర్థిక మంత్రిగా వ్యవహరించిన ఈటల రాజేందర్‌ను శుక్రవారం కమిషన్ ముందు హాజరుకానున్నారు. ఈనెల 9వ తేదీ సోమవారం రోజున నీటిపారుదల శాఖ మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కమిషన్ ముందుకు రానున్నారు. ఈనెల 11వ తేదీ బుధవారం రోజున మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును కూడా కమిషన్ విచారించనున్నది. రాజకీయప్రతినిధుల విచారణలు తదుపరి కమిషన్ తుది నివేదికను ఈనెలాఖరులోగా ప్రభుత్వానికి అందజేస్తుంది.

## స్థానిక ఎన్నికలకు కేబినేట్ ఆమోదం



తీసుకున్నారు. ఈనెల చివరిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వర్షాకాలం నేపథ్యంలో జూన్, జూలైలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణ సాధ్యాసాధ్యాలపై చర్చించారు. అలాగే కాళేశ్వరంపై 300 పేజీల ఎన్డీఎస్ఏ రిపోర్ట్, 150 పేజీల విజిలెన్స్ రిపోర్ట్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఇచ్చారు. రిపోర్ట్‌పై మంత్రుల అభిప్రాయాలను సీఎం రేవంత్‌రెడ్డి తెలుసుకున్నారు. ఏపీలో పరిశ్రామికాభివృద్ధికి వివిధ జిల్లాల్లో ప్రభుత్వ భూములను బదిలీ చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. స్పెషల్ ఎక్సైజ్ సెస్ అమలు చేయాలని గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విద్యాశాఖలో మరో డైరెక్టర్ నియామకం చేపట్టాలని మంత్రి మండలి నిర్ణయించింది. విద్యుత్ శాఖలో 300 పోస్టుల క్రియేషన్‌కు ఆమోదించింది. ఉద్యోగుల డిమాండ్లపై సుదీర్ఘంగా తెలంగాణ కేబినెట్ చర్చించింది. అధికారుల కమిటీ నివేదికపై మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగుల డీఏ, ఆరోగ్య భద్రత సహా..పెండింగ్ బిల్లుల అంశాల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. జహీరాబాద్ ఇండస్ట్రియల్ అథారిటీ- ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మహిళా సంఘాలకు బీమా నిధుల విడుదలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ములుగులో పామాయిల్ ఫ్యాక్టరీకి 12 ఎకరాల భూమిని కేటాయిస్తూ కేబినెట్ ఆమోదించింది. కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దివంగత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా నామకరణం చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి యూనివర్సిటీ- కార్యకలాపాలు ప్రారంభించనున్నారు. దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కేరాఫ్‌గా కొత్తగూడెం నిలిచింది. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీతో తెలంగాణ ఖ్యాతి పెరుగనుంది. ఈ సందర్భగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృతజ్ఞతలు తెలిపారు.

# చెత్త, ముళ్ల పొదల్లో పసికందులను పడేయడం దారుణం

సంస్థలు, మేధావులు తమ విలువైన సలహాలు ఇచ్చారని అన్నారు.ౖ÷లంగాణ ఏర్పాటై 10 సంవత్సరాలైనా ఇప్పటికీ బాల్య వివాహ నిరోధక చట్ట రూల్స్‌ను అడాప్ట్ చేసుకోకపోవడం బాధాకరమన్నారు. త్వరలో రూల్స్‌ను అడాప్ట్ చేసుకుంటామని ప్రకటించారు.మహిళా శిశు సంక్షేమం కోసం నిపుణులతో ఒక అడ్వైజరీ కమిటీ నియమిస్తామని చెప్పారు. వారి సలహాలు సూచనలతో శాఖ ద్వారా అందుతున్న సేవలను మరింత పటిష్టపరుస్తామని వెల్లడించారు. బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు చేస్తామనన్నారు. స్వీయ రక్షణ టీంలుగా స్నేహ కమిటీలు పనిచేస్తాయని చెప్పుకొచ్చారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా అమ్మాయిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కల్పిస్తామన్నారు. మహిళ, బాలికల భద్రత మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలను గుర్తించి అంగన్వాడీలను వారితో అనుసంధానం చేస్తామని అన్నారు. బాల్య వివాహాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామ సభల్లో, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లో బాల్య వివాహల వల్ల జరిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి తెలిపారు. ఐసీడీఎస్ పథకాలకు తెలంగాణ ప్రాంతంలోనే బీజం పడిందన్నారు.1972లో మహబూబ్‌నగర్‌లో ఫ్రీడమ్ ఫైటర్ దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఐసీడీఎస్ ప్రారంభించారని అన్నారు. ఆ అనుభవాల ఆధారంగానే దేశవ్యాప్తంగా ఇందిరా గాంధీ ఐసీడీఎస్ స్కీంను విస్తరింపజేశారని తెలిపారు. అంగన్వాడీ సేవలకు ఆరాధ్యులుగా దుర్గాబాయి దేశ్‌ముఖ్, ఇందిరా గాంధీ నిలిచారని చెప్పుకొచ్చారు. వారి ఆదర్శంగా అంగన్వాడీ సేవలను ప్రతి ఇంటికి చేర్చాలన్నారు. ఈ ఏడాది వేయి అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలను నిర్మించి ఇస్తామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసి స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. అంగన్వాడీ గదుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని.. కాబట్టి దేశ భవిష్యత్తును లిఖించేది అంగన్వాడీ సిబ్బంది అని తెలిపారు. కరీంనగర్‌లో ప్రతీ శుక్రవారం అంగన్వాడీ సిబ్బంది గ్రామస్తులతో సమావేశాలు నిర్వహిస్తున్నారన్నారు. అదే విధంగా అన్ని జిల్లాల్లో అమలు చేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల అడ్మిషన్లను , హాజరును పెంచాలని మంత్రి ఆదేశించారు. ఆకాశాన్ని చీల్చుకొని అమ్మాయిలు అంతరిక్షానికి వెళ్లినా భూమి మీద కొన్నిసార్లు రక్షణ కరువవుతుందన్నారు. అందుకే అమ్మాయిల స్వీయ రక్షణ కోసం బాలికా రక్షక టీంలను ఏర్పాటు చేస్తామన్నారు. అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణకు గురవుతారని హెచ్చరించారు. అమ్మాయిలను ముట్టుకుంటే కఠిన శిక్షలు తప్పవన్నారు. అమ్మాయిల పట్ల చెడుగా ప్రవర్తిస్తే ఇలాంటి శిక్షలు అనుభవించాల్సి వస్తుందో అబ్బాయిలకు అవగాహన కల్పించాలని మంత్రి సీతక్క వెల్లడించారు.

# పర్యావరణ విధ్వంసం ఆగేదెప్పుడు?

**ఆకాంక్ష :** ఏటా జూన్ 5న పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నా.... ప్రయోజనాలు, విధ్వంసాల గురించి చర్చించుకుంటున్నా మార్పు మాత్రం కానరావడం లేదు. ఈ భూమి ఏమైతే మనకేంటి అన్న ధోరణిలో పాలకులు, ప్రజలు ఉన్నారు. ప్రకృతికి మనిషే ప్రథమ శత్రువుగా మారాడు. అదే మనలను విధ్వంసం చేస్తోంది. రకరకాల జబ్బులకు కారణమవుతోంది. అయినా మనలను మనం సంస్కరించుకోలేక పోతున్నాం. దుష్పరిణామాలపై మేల్కోవడం లేదు. సంస్కరించుకుని పయనించలేక పోతున్నాం. ఏటా జూన్5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఉపన్యాసాలు ఇవ్వడం,మొక్కలు నాటడంతో పని పూర్తి చేస్తున్నారు. కానీ కార్యాచరణ కానరావడం లేదు. ప్రధానంగా ప్లాస్టిక్ భూతం కలిగిస్తున్న దుష్ఫలితాలపై చర్చించడం లేదు. ప్లాస్టిక్ మన జీవితంలో భగంగా మారింది. దానిని బయటపడేయంతో చేతులు దులుపుకుంటున్నాం. చెట్లను పూర్తిగా నరికేశాం. అసలు అడవులను పూర్తిగా నిర్మూలించాం. కొండలను పిండి చేసి వాటి మనుగడ లేకుండా చేస్తున్నాం. పశువులను కూడా బతకనీయ కుండా మనం ఆహారంగా తీసుకుంటున్నాం. అడవుల నరికివేత వల్ల జంతువులు పూర్తిగా తగ్గిపోయాయి. కోతులు గ్రామాలపై పడి ప్రజలను రక్కుతున్నాయి. పంటలను నాశనం చేస్తున్నాయి. పంటల కోసం విపరీతంగా రసాయన ఎరువులు వాడేస్తున్నాం. ఇవన్నీ మనకు క్యాన్సర్ లాంటి జబ్బులకు కారణం అవుతున్నాయి. ఇవన్నీ తెలిసీ జరుగుతున్న అతిపెద్ద పొరపాట్లు. అయినా మనకు జ్ఞానోదయం కలగడం లేదు. యూరోప్ దేశాల్లో ప్రకృతి పరిరిక్షణకు ప్రాధాన్యం ఇస్తుంటే మనం మాత్రం విధ్వంసం సృష్టిస్తున్నాం. నదులను, చెరువులును మింగేస్తున్నాం. భారీ వర్షాలుకురిసినప్పుడు ఊళ్లకు ఊళ్లు కొట్టుకు పోయాక కానీ మనకు తెలిసి రావడం లేదు. గతేడాది బుడమేరు, ఖమ్మం ఘటనలు ఇంకా మన కళ్లముందే కదలాడుతున్నాయి. ఏటా భారీ వర్షాలు కురిసినా లక్షల క్యూసెక్కుల నీరు సముద్రం పాలు కాక తప్పడంలేదు. ఉత్తరాదిలో ముఖ్యంగా అసోం తదితరరాష్ట్రాల్లో అప్పుడే వరదలు మొదలయ్యాయి. ఇప్పటికే పదుల సంఖ్యలో ప్రజలు మృత్యువాత పడ్డారు. వరదనీరు సముద్రం పాలు కాకుండా నీటిని ఒడిసి పట్టి తరవాతి కాలంలో ఉపయోగించే ప్రణాళికలు ఇంకా రూపుదిద్దుకోవడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ తరహా ఆలోచనలు చేయక పోవడంతో ఏటా వరదల్లో ప్రజలు మునిగిపోతున్నారు. నదులు ఉప్పొంగినప్పుడు వేలాదిగ్రామాలు వరదల్లో చిక్కుకుంటున్నాయి. ఏటా కృష్ణా,గోదావరి జలాలు సముద్రం పాలు కాక తప్పడంలేదు. వరదల్లో ప్రజల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నా పట్టించుకోలేదు. ఎపి, తెలంగాణలో పలుప్రాంతాలతో పాటు ఉత్తరాదిలో వరదలు ముంచెత్తడం ఆనవాయితీగా మారింది. బీహార్,గుజరాత్,అసోం ,కేరళ తదితర రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాలు, పట్టణాలు వరదనీటిలో మునిగి పోతున్నా మేల్కోవడం లేదు. వరదలు వస్తే తక్షణ చర్యలు తీసుకునే అవకాశం లేకుండా పోయింది. నగరాలతో పాటు, సమీప ప్రాంతాల్లో ఉన్నచెరువులను కుంటలను ఆక్రమించుకున్న కారణంగా కుండపోత వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్నాయి. ప్రకృతి విధ్వంసం వల్ల వాతావరణ విపరీత ధోరణులు కానవస్తున్నాయి. వరదలు పంటలను, ప్రజలను నష్టాలపాల్జేస్తున్నా పట్టించుకోవడం లేదు. ప్రత్యామ్నాయ ప్రణాళికలు లేవు. దేశంలో ఒక ప్రాంతంలో కరువు, మరో ప్రాంతంలో సాధారణ స్థాయి కంటే కొన్ని రెట్ల అధిక వర్షాలు పడటం పర్యావరణ సమస్య తీవ్రతకు సంకేతం. భారీ వర్షాలు, వరదల వలన కలిగే నష్టాలు విషాదకరం. నదీ ప్రవాహాలను సమర్థవంతంగా నియంత్రించి నీటిని ఒడిసిపట్టే బదులు పర్యావరణ నిబంధనలను ప్రభుత్వమే ఉల్లంఘించి వరదనీటి ప్రవాహాలు అదుపు తప్పేందుకు కారణభూతమవుతోంది. దీర్ఘకాలంలో పర్యావరణానికి చేటు కలిగిస్తున్న మానవ తప్పిదాలు ఊహించని ఉత్పాతాలకు కారణం కావడం మిక్కిలి ఆందోళనకరం. పర్యావరణ, సంస్కృతి, జీవ వైవిధ్యాల పరంగా ప్రాశస్త్యం కలిగిన పశ్చిమ కనుమలు రానురాను ప్రమాద భరితంగా తయారవడానికి దోపిడీతో కూడిన మానవ తప్పిదాలే కారణమని పర్యావరణవేత్తలు నెత్తీనోరూ మొత్తుకుంటున్నారు. గనుల,క్వారీల తవ్వకాలు,అడవుల విధ్వంసం, పట్టణీకరణ, అటవీ భూములను అటవేతర పనులకు మార్పు చేయడం, నదులు, నదీ ప్రవాహ ప్రాంతాలకు అడ్డంగా పక్కా నిర్మాణాల వంటివి పశ్చిమ కనుమలను విధ్వంసం చేస్తున్నాయి. కేరళ, తమిళనాడు, గోవా, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్ పశ్చిమ కనుమల్లో భాగం. గతేడాది నాటి కేరళ మహోగ్ర వరదలతో సహా ప్రస్తుత జలవిపత్తుల వరకు అన్నీ పడమటి కనుమల్లోనే సంభవిస్తుండటాన్ని బట్టి చూస్తే పర్యావరణవేత్తల ఆందోళనలు వాస్తవిక రూపం దాల్చుతున్నాయని భావించాల్సి ఉంటుంది. 2013లో ఉత్తరాఖండ్‌ను అకస్మిక వరదలు ముంచెత్తినప్పుడు నదులపై ఇబ్బడిముబ్బడిగా నెలకొల్పిన జల విద్యుత్ ప్రాజెక్టులు నదుల ప్రవాహాన్ని ఆటంకపర్చి చుట్టుపక్కనున్న ప్రాంతాలను ముంచెత్తాయని కనుగొన్నారు. కానీ నేటికీ ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలూ చేపట్టలేదు. మళ్లీ ఎప్పుడైనా వరదలొచ్చినప్పుడు మాత్రమే అలాంటి అక్రమాలు చర్చకొస్తాయి. ప్రభుత్వాలకు ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం అబ్బినందున ప్రజలకు కష్టనష్టాలు తప్పట్లేదు. మొత్తంగా వరదలకు దేశంలోని దక్షిణ, పశ్చిమ ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. భారీ వర్షాలు, వరదల ఉధృతికి కేరళ, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్,బీహార్‌లు జలదిగ్బంధంలో చిక్కుకుంటున్నాయి. అత్యధిక వర్షపాతం నమోదయినా నీటి సంరక్షణపై పాలకుల్లో చిత్తశుద్ధి లోపించడంతో పాటు, అమలు చేయాలన్న లక్ష్యం కానరావడం లేదు. ఇటీవల ఆర్థిక నగరం ముంబయి ముంపునకు గురైంది. ఇవన్నీ పర్యావరణ విధ్వంసానికి కారణంగా చూడాలి. వీటిని నిరోధించేలా మన కార్యాచరణ ఉంటే తప్ప భవిష్యత్ ఉత్పాతాలను తట్టుకోలేమని పర్యావరణవేత్తలు ఆందోళన చెందుతున్నారు.

# నీతి ఆయోగ్ చర్చల ప్రభావం ఎంత?

**న్యూఢిల్లీ,జూన్5 ఆకాంక్ష :** ప్రధానమంత్రి మోడీ సమక్షంలో... ఇటీవల జరిగిన నీతి ఆయోగ్ భేటీలో పలు అంశాలపై చర్చ జరగడం అటుంచితే..పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరు కాలేదు. తెలుగు రాష్ట్రాలకు చెందిన సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు హాజరై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చక్కగా ఇచ్చారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల సంక్షేమం అన్నది ఉమ్మడిగా నిర్ణయించి ముందుకు సాగాల్సి ఉంది. పార్లమెంటులో సమస్యలపై చర్చించడం లేదు. నీతి ఆయోగ్‌లోనూ ప్రధాని ప్రసంగానికే పెద్దపీట వేస్తున్నారు. హాజరైన సిఎంలు ప్రస్తావించిన అంశాలపై చర్చించడం లేదా, తదుపరి చర్యలు కానరావడం లేదు. మొత్తంగా దేశంలో కేంద్రంలో ఏ పార్టీ అధికారం లో ఉన్నా సమావేశాలు, చర్చలు అన్నవి తూతూ మంత్రంగా సాగుతున్నాయి. సమావేశాలు, చర్చలు అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రజల ఇష్టాఇష్టాలతో సంబంధం లేకుండా సాగుతున్నాయి. అనేక సందర్భాల్లో నీతి ఆయోగ్ సమావేశాల్లో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు వివిధ సమస్యలపై నేరుగానే ప్రశ్నించారు. ఆయా రాష్ట్రాల సమస్యలను దేశం దృష్టికి తీసుకెళ్లారు. అయినా లాభం లేకపోవడంతో ఇక సమావేశాలకు హాజరు కావడం దండగ అన్న భావనలో ఉన్నారు. నీతి ఆయోగ్ ప్రారంభించి సమయంలో కనిపించిన స్ఫూర్తి లోపించింది. నీతి ఆయోగ్ ఏర్పాటు దశలో ప్రధాని మోడీ ఆనాడు చేసిన ప్రకటనకు భిన్నంగా ఈ పదకొండేదేళ్లుగా నీతి తప్పిన ఆయోగ్‌గా అవతరించింది. సహకార సమాఖ్య సూత్రాలకు అనుగుణంగా మొత్తం దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలంటే ఆయా రాష్ట్రాలకు తగిన గౌరవం ఇచ్చి వారిని కూడా ఇందులో భాగస్వాములను చేయాల్సి ఉంది. రాష్ట్రాలను కలుపుకుని ముందుకు సాగాల్సిన కేంద్రం ఆ దిశగా పనిచేయడం లేదు. మళ్లీ పాతపద్దతిలోనే సాగుతోంది. నీతి ఆయోగ్ లక్ష్యాలను విస్మరించారు. ఇక్కడ జరిగే చర్చలకు పెద్దగా ప్రాధాన్యం ఉండడం లేదు. ఇదే విషయాన్ని పలువురు సిఎంలు నిర్మొహమాటంగా చెప్పేస్తున్నారు. అంతెందుకు ఒకే పన్ను విధానం అంటూ తీసుకుని వచ్చిన జిఎస్టీని సమర్థించిన ఆయా రాష్ట్రాల సిఎంలే ఇప్పుడు దాని బారినుంచి రక్షించాలని కోరుకుంటున్నారు. వివిధ రంగాలపై అది చూపిస్తున్న చెడు ప్రభావాన్ని విశ్లేషించుకోవాల్సిన కేంద్రం ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందే తప్ప ప్రజల కోణంలో ఆలోచించడం లేదు. ప్రజలు అనేక సందర్భాల్లో తమ నిరసనలు వ్యక్తం చేస్తున్నా పట్టించుకోవడం లేదు. బ్యాంకుల్లో దాచుకున్న డబ్బును సొంత అవసరాలకు తీసుకోవ డానికి కూడా ఇబ్బంది పడటాన్ని గ్రామాల్లో ఇప్పటికీ చూస్తున్నాం. నగదు ఉపసంహరణపై ఎన్నో ఆంక్షలు పెట్టారు. ఇలాంటి వాటి వల్ల ప్రజలు ఇబ్బంది పడుతూనే ఉన్నారు. ఆహారధాన్యాల ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఇవన్నీ నీతి ఆయోగ్‌లో చర్చించడం లేదు. పార్లమెంటులో చర్చకు అవకాశం ఉండడం లేదు. మొత్తంగా పాలకులకు అధికారమే తప్ప ప్రజలు కనబడడం లేదు. ఎంపిలు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, గవర్నర్ వ్యవస్థ ఇలా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం బదులు నానాటికి దిగజారుస్తున్నాయి. ప్రజల డబ్బు నీళ్లప్రాయంగా ఖర్చవుతోంది. రాజకీయాల్లో ఎదుటి పక్షాలను ఢీకొట్టేందుకు తమ తెలివిని ఉపయోగిస్తున్న పాలకులు ప్రజల సమస్యలు పరిష్కరించడంలో శ్రద్ద చూపడం లేదు.రాజకీయ సంస్కరణలు రావాలి. పాలకుల తీరులో మార్పు రావాలి. ప్రజాధనం వృధా ఖర్చులకు కళ్లెం పడాలి. ముక్కుపిండి వసూలు చేస్తున్న పన్నులను పాలకుల విసలాలకు ఖర్చు చేసుకుంటున్నారు. ఉమ్మడి ఎపి విడివడ్డ తరవాత జరిగిన ఆర్థిక విధ్వంసమే ఇందుకు కారణం. అభివృద్ధి పేరుతో చేసిన అప్పులకు నేతలను బాధ్యులుగా చేస్తే మంచిది. రాజ్యాంగం ఏ మేరకు ఎంతవరకు అమలు సాధించామన్నది పాలకులుగా రాజకీయ పార్టీల నేతలు మననం చేసుకోవాలి. అందరికీ సమ న్యాయం అందుతుందా అన్నది చూడాలి. నేలవిడిచి సాము చేసే విధంగా దేశీయంగా ఉత్పత్తులపై దృష్టి పెట్టి స్వయం సమృద్ధి సాధించకుండా దావోస్ లాంటి వేదికలపై పెట్టుబడులకు వెంపర్లాడుతున్న విధానం పోవాలి. దేశీయంగా ఉన్న సాంకేతికతను ఉపయోగించుకుని యువతను స్వయం సమృద్ధికి సన్నద్ధం చేయాలి. వ్యవసాయం, అనుబంధ రంగాలను అభివృద్ధి చేస్తే ఈ దేశం ఇతర దేశాలకు ఆహారధాన్యాలను ఎగుమతి చేయగలదు. సింగపూర్, మలేషియా తదితర చిన్నదేశాలను ఆదర్శగా తీససుకుని ఆయా రాష్ట్రాలు స్వయం సమృద్ధి సాధించే ప్రణాళికలతో సాగాల్సిన అవసరాన్ని గుర్తించాలి. నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరుగుతోంది. ఆరోగ్యం అందని ద్రాక్షగా మారింది. విద్య విలాసవస్తువుగా మారింది. ఇలాంటి అసమనాతలను రూపుమాపేందుకు పాలకులు చిత్తశుద్ధితో కృషి చేయడం లేదు. ఈ రంగాలకు కేటాయింపులు పెరగడం లేదు. ఆనాటి పాలకుల దూరదృష్టి లోపం కారణంగా మనకు వారసత్వంగా వచ్చిన సకల అవలక్షణాలు ప్రజలను ఇంకా దరిద్రంలోనే ముంచెత్తుతున్న వేళ పాలకులు గతాన్ని నెమరేసుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. ఆహారధన్యాలను ఇంకా ఎందుకు దిగుమతి చేసుకుంటున్నామో ఆలోచన చేయాలి. రాజకీయ దృక్కోణంలో కాకుండా అభివృద్ధి కోణంలో పాలన చేయాల్సిన విషయాన్ని పాలకులు వంటబట్టించు కోవాల్సి ఉంది. ఐదేళ్లు అధికారంలోకి రాగానే మరో ఐదేళ్లు గద్దెపై ఉండడ మెలా అన్న ఆలోచన చేయడం వల్లనే భారత్ కూడా ఇంకా దారిద్య్రం, నిరక్షరాస్యత, వసతుల కొరత, ఆహారధాన్యాల కొరతతో అలమటిస్తోంది. ఇదంతా పాలకుల దృష్టి లోపంగా చూడాలి. నిజానికి దేశంలో నల్లధనం, అవినీతి పోవాలంటే రాజకీయ పార్టీల నుంచే ప్రక్షాళన మొదలవ్వాలి. నల్లధనం రూపంలో రాజకీయ పార్టీలు విరాళాలు తీసుకుని ఓటర్లను కొనుగోలు చేయడానికి వాడుతున్నాయి.వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు రాజకీయ పార్టీలకు ఇస్తున్న విరాళాలలో అత్యధిక భాగం నల్లడబ్బు రూపంలోనే ఉంటోంది. ఈ పరిస్థితిని నివారించకుండా ఎన్ని సంస్కరణలు చేసినా ఫలితం ఉండదు. ప్రజలకు అందని నగదు రాజకీయ పార్టీలకు మాత్రం లభిస్తోంది. ఎన్నికల్లో ఆయా పార్టీలు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న వైనం చూస్తున్నాం. అన్నిరంగాల్లో మనం ముందంజ వేయాల్సిన దశలో ఇంకా దిగుబడులపై ఆధారపడుతూ ఎగుమతుల విషయంలో లక్ష్యం లేకుండా సాగుతున్నాం. మనం చేపట్టిన సంస్కరణలు ఫలితాలు ఇవ్వడం లేదన్న విషయాన్ని గుర్తించడం లేదు. నీతి ఆయోగ్‌ను బలోపేతం చేస్తూ రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకుని ఉమ్మడిగా ముందుకు సాగాల్సి ఉంది.

## ఏసీపీ మాధవిని యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ సభ్యుల సత్కారం



హుజూరాబాద్(ఆకాంక్ష న్యూస్) : హుజూరాబాద్ టౌన్‌లో ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) వాసంశెట్టి మాధవిని యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ సభ్యులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెను శాలువాతో సత్కరిస్తూ, అభినందనలు తెలిపారు. ఈ సందర్బంగా సభ్యులు మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణలో మాధవికి మంచి గుర్తింపు ఉందని పేర్కొన్నారు. అలాగే, హుజూరాబాద్ ఏసీపీగా ఆమె మరింత పేరు ప్రఖ్యాతులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కన్వీనర్ గూడూరి స్వామి రెడ్డి, బండ లక్ష్మారెడ్డి, కాటిపల్లి సంజీవరెడ్డి, పసుల స్వామి, గూడూరి ప్రభాకర్ రెడ్డి, మొలుగూరి మొగిలి, జాన్, కంకణాల జనార్ధన్ రెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల ఆశయానికి నిలువ నీడగా "ఇందిరమ్మ ఇళ్ల పథకం"



మెదక్(ఆకాంక్ష న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల ఆకాంక్షలకు బలంగా నిలుస్తుందని మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు. గురువారం మెదక్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ఇళ్ల మంజూరు ప్రతాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, హౌసింగ్ పీడీ మాణిక్యం, డీపీఓ యాదయ్యతో పాటు అన్ని మండలాల ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు, లబ్ధిదారులు హాజరయ్యారు. అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే రోహిత్ రావు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ %–% "తెలంగాణ ప్రభుత్వం నిరుపేదలకు సురక్షిత నివాసాన్ని అందించాలనే ధ్యేయంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించింది. ప్రతి మండలంలో ఒక్కో గ్రామం చొప్పున గత జనవరి 26న ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. దశలవారీగా అందరికి ఇళ్ల మంజూరు జరుగుతుందని" చెప్పారు. నియోజకవర్గంలో విద్య, వైద్యం రంగాల్లో కూడా ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు మరింత సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ %–% "పేదల సొంతింటి కలను నిజం చేయాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. లబ్ధిదారులు ఇంటి నిర్మాణానికి అవసరమైన సామాగ్రిని ఒకేసారి కొనుగోలు చేస్తే ఖర్చు తగ్గించుకోవచ్చు" అని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉట్నూర్ : విద్యార్థులు ఉన్నత లక్ష్యాల కోసం శ్రమించాలి....



ఆదిలాబాద్ (ఆకాంక్ష న్యూస్) : విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే కష్టపడి చదవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి ఖుష్బూ గుప్తా అన్నారు. హైదరాబాద్‌లోని మోడల్ కళాశాలలో ఉచితంగా ఇంటర్ విద్యాభ్యాసం మరియు ప్రవేశ పరీక్షల కోసం ప్రత్యేకంగా ఎంపికైన 15 మంది గిరిజన విద్యార్థులను హైదరాబాద్‌కు ప్రత్యేక బస్సులో పంపించారు. ఈ సందర్భంగా ఆమె జెండాను ఊపి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. గత ఏప్రిల్‌లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆశ్రమ గురుకుల పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు రాత పరీక్షలు, ముఖాముఖి ఇంటర్వ్యూలు నిర్వహించగా, ఎంపికైన వారిని ఉచిత కోచింగ్‌కు పంపిస్తున్నామని తెలిపారు. గిరిజన విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ ఉందని, వారి భవిష్యత్ కోసం ఐటిడిఏ ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. ఎంపికైన విద్యార్థులు కృషిచేసి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి అంబాజీ, వైద్యాధికారి జగన్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ముక్తాపూర్ చెరువుకట్ట వద్ద మొక్కలు నాటిన మహిళా సంఘ సభ్యులు



యాదాద్రి భువనగిరి జిల్లా(ఆకాంక్ష న్యూస్) : ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించు కుని భూదాన్ పోచంపల్లి మండలం ముక్తాపూర్ గ్రామంలో పర్యావరణ పరిరక్షణకు నిదర్శనంగా మొక్కల నాటింపు కార్యక్రమ ం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రతి గ్రామంలో విస్తృతంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించడం అత్యవసరం. పర్యావరణాన్ని రక్షించడం మనందరి బాధ్యత. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ఇప్పుడు మనమే చర్యలు తీసుకోవాలి," అని వ్యాఖ్యానించారు. చెరువుకట్ట వద్ద మహిళా సంఘ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు రాజేశ్, వార్డ్ ఆఫీసర్లు, మెప్మా సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గ్రామస్తులందరిలో పర్యావరణంపై చైతన్యం పెంచేలా ఆకర్షణీయంగా సాగింది.

# పోలీసుల చక్రబంధంలో గద్వాల గ్రామాలు వణికిపోతున్న ప్రజలు

- ఇథనాల్ ఫ్యాక్టరీపై రైతుల తిరుగుబాటు
- పచ్చని పొలాల్లో పరిశ్రమ వద్దు: గద్వాల రైతుల ఆగ్రహ గళం...

గద్వాల జిల్లా(ఆకాంక్ష న్యూస్) : అలంపూర్ నియోజకవర్గం జోగుళాంబ గద్వాల జిల్లా రాజోళి మండలం పెద్ద ధన్వాడ శివారులో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ పచ్చని పొలాలను మింగేస్తుందనే భయంతో రైతులు పెద్దఎత్తున తిరగబడారు. ఈ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా రైతులు చేసిన నిరసనలు ఉద్రిక్తతకు దారి తీసిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన టీడీపీ నేతలు శ్రీనివాసులు జబ్బల, శ్రీసాయి జబ్బల ఆధ్వర్యంలోని గాయత్రి రెన్యువబుల్ ఫ్యూయల్స్ అల్లాయిడ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (%+=ఖీ%) ఫ్యాక్టరీ నిర్మాణాన్ని ప్రారంభించడంతో రైతులు వర్షంలా గుంపులుగా అక్కడికి చేరుకుని వ్యతిరేకత తెలిపారు.

### గ్రామస్తుల వ్యతిరేకత : నిరసనల వెల్లువ

ఉదయం 9 గంటల నుంచే పెద్దధన్వాడ, దాని పరిసర గ్రామాలైన యర్రగుంటపల్లి, బసవాపూర్, గుండారం, సిద్దాపూర్‌ల రైతులు ఆందోళనకు దిగారు. గ్రామ శివారుల గట్ల వెంట చేరిన రైతులు, "ఇది వ్యవసాయ భూమి, మాకు జీవనాధారం.. మాపై మోసం చేసి ఫ్యాక్టరీ పెడతారా?" అంటూ అక్కడున్న కంపెనీ అధికారులను నిలదీశారు. ఒక్కసారిగా ఉద్రిక్తత మొదలై కంపెనీ క్యాంపు కార్యాలయంపై రైతులు దాడి చేసి వాహనాలు ధ్వంసం చేశారు. తాత్కాలిక షెడ్లను కూల్చి, కంటెయినర్‌కు నిప్పు పెట్టారు. పోలీసుల అరెస్ట్‌లకు ముందే ఫ్యాక్టరీ సిబ్బంది పరారయ్యారు.

### పోలీసుల పగబట్టిన చర్యలు

రైతులు దాడులకు దిగిన వీడియో ఆధారంగా సాయంత్రం పోలీసు బలగాలు గ్రామాలపై విరుచుకుపడ్డాయి. 12 మంది రైతులను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ జగదీశ్వర్ తెలిపారు. మరో ఐదుగురికి నోటీసులు ఇచ్చారు. అదుపులోకి తీసుకున్నవారిని బస్సుల్లో కోర్టుకు తరలించారు. అయితే, రైతుల వర్గాల ఆరోపణల ప్రకారం %–% రాత్రివేళ 60 మందికి పైగా రైతులను విచక్షణలేకుండా అదుపులోకి తీసుకుని చిత్రహింసలకు గురిచేసినట్లు వెల్లడించారు. భయాందోళనతో మహిళలు, చిన్నపిల్లలు పొలాల్లో దాక్కుని ఉన్నారు. గ్రామాల్లో ఉధృతమైన పోలీసు మోహరింపుతో జనజీవితం స్థంభించిపోయింది.

### రాజకీయ నేతల మద్దతు: అనుమానాస్పద బందోబస్తు

ఈ ఫ్యాక్టరీ ఏర్పాటు విషయంలో అధికార కాంగ్రెస్ పార్టీ నేతల ఆశీర్వాదం ఉందని, బీఆర్ఎస్ నేతలు వ్యతిరేకిస్తున్నారని తెలుస్తోంది. అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి రైతులకు మద్దతు తెలుపుతూ %–% "ఫ్యాక్టరీను ఎట్టి పరిస్థితుల్లోనూ స్థాపించనివ్వం" అని స్పష్టం చేశారు. ఇదే విషయంపై స్పందించిన విజయుడు %–% "రైతుల భావోద్వేగాలను ప్రభుత్వం గౌరవించాలి, వెంటనే అనుమతులు రద్దు చేయాలి" అని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా గృహనిర్బంధంలో పెట్టినదీ విశేషం.

### గత చరిత్ర - మోసంతో భూముల స్వాధీనం

2017లో వ్యవసాయం చేసేందుకు అంటూ తక్కువ ధరకు రైతుల భూములు కొనుగోలు చేసిన %+=ఖీ% సంస్థ, ఆ తర్వాత ఫ్యాక్టరీ నిర్మాణ అనుమతులు తీసుకోవడం రైతుల విశ్వాసానికి ఘాతం చేసింది. గత నాలుగు నెలలుగా 12 గ్రామాల్లో రైతులు రిలే నిరాహార దీక్షలతో తమ వ్యతిరేకతను తెలియజేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం ఆందోళన కలిగిస్తోంది.

### పర్యావరణం మీద ప్రభావం - రైతుల ప్రధాన భయం

ఇథనాల్ ఫ్యాక్టరీ వల్ల భూగర్భజలాలు కలుషితమవుతాయని, గాలి మాసిపోతుందని, పచ్చని పొలాలు ఉజ్వల భవిష్యత్తు కోల్పోతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. "కార్పొరేట్ స్వార్థం కోసం మా భవిష్యత్తు తాకట్టు పెట్టకండి" అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# గిన్నిస్ బుక్ రికార్డు సాధించేలా యోగా

- జూన్ 21 విశాఖలో 5లక్షల మందితో నిర్వహణ
- ముఖ్య అతిథిగా ప్రధాని మోడీ రాక
- రీ సైక్లింగ్‌పై ప్రత్యేక పాలసీ తీసుకు వస్తాం: చంద్రబాబు

అమరావతి,జూన్5(ఆర్ఎన్ఎ): అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో విశాఖపట్నంలో యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. ఈ యోగా కార్యక్రమం గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించాలని ఆకాంక్షించారు. విశాఖపట్నంలోని ఆర్కేబీచ్‌లో 5 లక్షల మందితో యోగా కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించామని తెలిపారు. 25 లక్షల మందికి యోగా సర్టిఫికెట్లు జారీ అవుతాయని ప్రకటించారు. యోగా అనేది ప్రజలందరి జీవితంలో భాగమైందని.. ప్రజలు ఆరోగ్యవంతులు కావాలని కోరుకున్నారు. ఏపీలో గ్రీన్ కవర్ పెంచటం, గ్రీన్ ఎనర్జీ సాధించటం, సర్క్యులర్ ఎకానమీ, ప్రజల ఆరోగ్యం కోసమే యోగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇదే స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని నియంత్రించడమే లక్ష్యంగా పనిచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. ప్లాస్టిక్ మానవాళికి పెనుసవాల్‌గా మారిపోయిందని తెలిపారు. ఆవులు, గేదెలు ప్లాస్టిక్ వ్యర్థాలను తింటు-న్నాయని.. ఆ పాలనే మనం తాగుతున్నామని వివరించారు. ఏనుగులు కూడా ప్లాస్టిక్ తిని అనారోగ్యం పాలవుతున్నాయని చెప్పారు ముఖ్యమంత్రి చంద్రబాబు. ప్రతీ నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కడా కనిపించకుండా చేయాలన్నదే తమ లక్ష్యమని చెప్పారు. భూతాపంతో ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయని.. గ్లోబల్ వార్మింగ్ ప్రపంచానికి సవాల్‌గా మారిందని చెప్పుకొచ్చారు. వర్షాలు తగ్గాయి, భూగర్భజలాలు ఇంకిపోతున్నాయి, సాగునీరు తగ్గిపోతోందని అన్నారు. భూగర్భ జలాల్లో ఎ÷–లోరైడ్ పెరిగి అనారోగ్య సమస్యలు వస్తున్నాయని చెప్పారు. ప్రస్తుతం ఏపీలోని 68 నియోజకవర్గాల్లో ఉన్న నగరవనాలను 175 నియోజకవర్గాల్లోనూ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రీసైక్లింగ్‌పై ప్రత్యేక పాలసీ తీసుకురావాలని ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాజధాని అమరావతి ప్రాంతంలోని అనంతవరం గ్రామంలో ఏర్పాటు- చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. రీసైక్లింగ్ అంశంలో శాఖల మధ్య సమన్వయం అవసరమని పేర్కొన్నారు. రాజధాని అమరావతిలో పచ్చదనం పెంచేందుకు ప్రధాని నరేంద్రమోడీ చేసిన సూచనలు సైతం పరిగణనలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. మియావాకీ గార్డెన్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలంటూ దిశానిర్దేశం చేశారు. మలేషియా, సింగపూర్, సౌత్ కొరియా, జపాన్, అమెరికాలో మియావాకీ విధానాలపై దృష్టి సారించాలని ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. పంచాయతీ రాజ్, పట్టణాభివృద్ధి, కాలుష్య నియంత్రణ మండలి తదితర శాఖల సమన్వయంతో ప్రతీ 15 రోజులకోసారి రీసైక్లింగ్ విధానంపై తనకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. సైక్లింగ్‌పై మూడు ప్రాంతాల్లో ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేసి.. మొబైల్ వాహనం ద్వారా కళాశాలల విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై కాలుష్య నియంత్రణ మండలి ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం చంద్రబాబు నాయుడుతోపాటు- డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణతోపాటు- పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. రోవైపు రాజధాని అమరావతిని కూటమి ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న క్రమంలో ఆ ప్రాంతలో 30 శాతం బ్లూ అండ్ గ్రీన్ ఉండేలా నిర్మాణాలను ప్రభుత్వం చేపడుతోంది. భవిష్యత్తులో కనీసం 2 నుంచి 3 డిగ్రీల ఉష్ణోగ్రతలు తక్కువ ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటుంది. సింగపూర్, జపాన్‌తో సంప్రదించి అక్కడ ప్లాంటేషన్ ఎలా ఉందో.. అదే తరహాలో ఇక్కడ సైతం ఉండే విధంగా చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు.

# చెత్త, ముళ్ల పొదల్లో పసికందులను పడేయడం దారుణం

- వారికోసం అక్కడక్కడా ఊయలలుఏర్పాటు చేసే యోచన
- మహిళా స్వచ్ఛంద సంస్థలతో త్వరలో సమావేశం
- మేధోమధన సదస్సులో మంత్రి సీతక్క వెల్లడి

హైదరాబాద్,జూన్5(ఆకాంక్ష ): త్వరలో మహిళల హక్కుల మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించి మహిళ భద్రత కోసం పటిష్ట విధానాలను రూపొందిస్తామని మంత్రి సీతక్క తెలిపారు. చాలా చోట్ల ముళ్ళ పొదల్లో, చెత్తకుప్పల్లో అప్పుడే పుట్టిన బిడ్డలను వదిలేసి వెళుతున్నారని.. చీమలు, కుక్కలు, చెత్త, ముండ్ల మధ్య శిశువుల ప్రాణాలు పోతున్నాయన్నారు. దీన్ని నివారించేందుకు వీలున్న చోట ఊయలలను ఏర్పాటు చేస్తామన్నారు. బిడ్డలను పారేయకుండా.. ఆ ఊయలలో వదిలేస్తే వారి బాధ్యతను తామే స్వీకరిస్తామని అన్నారు. మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నో కొత్త ఆలోచనలకు మేధో మధన సదస్సు ప్రాణం పోసిందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. రెండు రోజుల పాటు- జరిగిన మేధో మధన సదస్సు ముగింపు సభలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. మేధో మధన సదస్సు విజయవంతం అయ్యిందని.. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాల్లో ఇలాంటి సదస్సులు నిర్వహించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. ఈ సదస్సులో మహిళా శిశు సంక్షేమంపై పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, మేధావులు తమ విలువైన సలహాలు ఇచ్చారని అన్నారు. ¸÷లంగాణ ఏర్పాటై 10 సంవత్సరాలైనా ఇప్పటికీ బాల్య వివాహ నిరోధక చట్ట రూల్స్‌ను అడాప్ట్ చేసుకోకపోవడం బాధాకరమన్నారు. త్వరలో రూల్స్‌ను అడాప్ట్ చేసుకుంటామని ప్రకటించారు. మహిళా శిశు సంక్షేమం కోసం నిపుణులతో ఒక అడ్వైజరీ కమిటీ నియమిస్తామని చెప్పారు. వారి సలహాలు సూచనలతో శాఖ ద్వారా అందుతున్న సేవలను మరింత పటిష్టపరుస్తామని వెల్లడించారు. బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు చేస్తామనన్నారు. స్వీయ రక్షణ టీంలుగా స్నేహ కమిటీలు పనిచేస్తాయని చెప్పుకొచ్చారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా అమ్మాయిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కల్పిస్తామన్నారు. మహిళ, బాలికల భద్రత మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలను గుర్తించి అంగన్వాడీలను వారితో అనుసంధానం చేస్తామని అన్నారు. బాల్య వివాహాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామ సభల్లో, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లో బాల్య వివాహల వల్ల జరిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి తెలిపారు. ఐసీడీఎస్ పథకాలకు తెలంగాణ ప్రాంతంలోనే బీజం పడిందన్నారు .1972లో మహబూబ్‌నగర్‌లో ఫ్రీడమ్ ఫైటర్ దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఐసీడీఎస్ ప్రారంభించారని అన్నారు. ఆ అనుభవాల ఆధారంగానే దేశవ్యాప్తంగా ఇందిరా గాంధీ ఐసీడీఎస్ స్కీంను విస్తరింపజేశారని తెలిపారు. అంగన్వాడీ సేవలకు ఆరాధ్యులుగా దుర్గాబాయి దేశ్‌ముఖ్, ఇందిరా గాంధీ నిలిచారని చెప్పుకొచ్చారు. వారి ఆదర్శంగా అంగన్వాడీ సేవలను ప్రతి ఇంటికి చేర్చాలన్నారు. ఈ ఏడాది వేయి అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలను నిర్మించి ఇస్తామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసి స్థలాలను гలుర్తించాలని ఆదేశించారు. అంగన్వాడీ గదుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని.. కాబట్టి దేశ భవిష్యత్తును లిఖించేది అంగన్వాడీ సిబ్బంది అని తెలిపారు. కరీంనగర్‌లో ప్రతీ శుక్రవారం అంగన్వాడీ సిబ్బంది గ్రామస్తులతో సమావేశాలు నిర్వహిస్తున్నారన్నారు. అదే విధంగా అన్ని జిల్లాల్లో అమలు చేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల అడ్మిషన్లను , హాజరును పెంచాలని మంత్రి ఆదేశించారు. ఆకాశాన్ని చీల్చుకొని అమ్మాయిలు అంతరిక్షానికి వెళ్లినా భూమి మీద కొన్నిసార్లు రక్షణ కరువవుతుందన్నారు. అందుకే అమ్మాయిల స్వీయ రక్షణ కోసం బాలికా రక్షక టీంలను ఏర్పాటు చేస్తామన్నారు. అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణకు గురవుతారని హెచ్చరించారు. అమ్మాయిలను ముట్టుకుంటే కఠిన శిక్షలు తప్పవన్నారు. అమ్మాయిల పట్ల చెడుగా ప్రవర్తిస్తే ఇలాంటి శిక్షలు అనుభవించాల్సి వస్తుందో అబ్బాయిలకు అవగాహన కల్పించాలని మంత్రి సీతక్క వెల్లడించారు.

# రైతుల మంచి కోసం అందరం కలిసి పనిచేద్దాం:గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**కాలువల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఇరిగేషన్, డ్రైనేజీ అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే**

- డ్రైనేజీల్లో సమస్యలు పరిష్కారానికి రూ.2.05కోట్ల... O&NM విధులు మంజూరూ...
- సీజన్ ప్రారంభమయ్యే నాటికి కాలువల్లో సమస్యల పరిష్కారానికి కృషి
- కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల పనులు ఆలస్యమయితే వారిని బ్లాక్ లిస్ట్ లో పెడతా



**గుడివాడ, (ఆకాంక్ష న్యూస్)** గుడివాడ నియోజకవర్గ పరిధిలోని రైతాంగానికి మంచి చేసేందుకు అధికారులు, నీటి సంఘాలు అందరం కలిసి పని చేద్దామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు.గుడివాడ పట్టణం ఏలూరు రోడ్డులోని ప్రజా వేదిక కార్యాలయంలో ఇరిగేషన్ మరియు డ్రైనేజీ అధికారులతో ఎమ్మెల్యే రాము రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులు నియోజకవర్గ వ్యాప్తంగా కాలువల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించిన ఎమ్మెల్యే రాము అధికారుల వివరణతో సంతృప్తి వ్యక్తం చేశారు.ఒకటి రెండు చోట్ల కాంట్రాక్టర్ల నిర్లక్ష్యాన్ని గుర్తించిన ఎమ్మెల్యే రాము మందకోడిగా పనులు చేస్తే ఊరుకోనని కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో పనులు ఆలస్యం అయితే వారిని బ్లాక్ లిస్ట్ లో పెట్టేందుకు కూడా వెనకాడనని అధికారులతో ఎమ్మెల్యే రాము అన్నారు.ఈ సందర్భంగా డిసి చైర్మన్లు తీసుకొచ్చిన కొన్ని సమస్యలను ఎమ్మెల్యే రాము అధికారుల వద్ద ప్రస్తావించారు. నిర్ణీత సమయంలో సమస్యలను పరిష్కరించాలని ఆయన అధికారులకు సూచించారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సీజన్ ప్రారంభానికి ముందే కాలువలు మరియు డ్రైన్లలో సమస్యల పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు.ఇప్పటికే అనేక చోట్ల లక్ష్యాలకు అనుగుణంగా పనులు జరుగుతున్నాయన్నారు. డ్రైనేజీ కాలవల్లో తూడు మరియు గుర్రపు డెక్క తొలగింపు పనులు చేయడానికి ఆపరేషన్ అండ్ మెయింటైనెన్స్ నిధులు రూ.2.05కోట్లు మంజూరు కావడం సంతోషకరమన్నారు. సమస్యల పరిష్కారానికి అధికారులు మరియు నీటి సంఘాలు కలిసి పనిచేయడం వల్ల చక్కటి పురోగతి సాధిస్తున్నామని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. వర్షాలు కురిసేలోపు ఇరిగేషన్ డ్రైనేజీ కాలువలో సమస్యలను పరిష్కరించేలా అన్ని చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు.ఈ సమావేశంలో డి.సి చైర్మన్లు యార్లగడ్డ రవి, బొమ్మనబోయిన ఏసుబాబు, ఆంజనేయులు,ఇరిగేషన్ డి.ఈ భరత్,డ్రైనేజీ డి.ఈ గణపతి,ఏఈలు పలువురు నీటి సంఘాల నాయకులు పాల్గొన్నారు.





# జీవితానికి యోగా తోడైతే అంతా ఆనందమే:జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ప్రతిఒక్కరూ యోగాను దినచర్యలో భాగం చేసుకోవాలి**



**విజయవాడ, (ఆకాంక్ష న్యూస్)** ఎన్‌టీఆర్ జిల్లాను ఆరోగ్య జిల్లాగా తీర్చిదిద్దేందుకు చేయీచేయి కలుపుదామని దీంతో స్వర్ణాంధ్ర సాకారానికి మంచి పునాదులు పడతాయని, జీవితానికి యోగా తోడైతే అంతా ఆనందమేనని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.గురువారం విజయవాడ బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో ఆయుష్ శాఖ, జిల్లా అధికార యంత్రాంగం, కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక యోగా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. విద్యార్థులు, పరిశ్రమల ప్రతినిధులు, యోగా ఔత్సాహికులు తదితరులతో కలిసి యోగాసనాలు అభ్యసించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శరీరంలో కొత్త ఉత్సాహాన్ని నింపే యోగాసనాలను ప్రతిఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకునేలా ప్రోత్సహించేందుకు యోగాంధ్ర మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యానికి యోగాసనాల అభ్యసన ఎంత ముఖ్యమో పర్యావరణానికి మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతి సంస్థలో ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. ప్రజలు, అన్ని శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో పెద్దఎత్తున మొక్కలు నాటి హరిత విస్తీర్ణం పెంచేందుకు కృషిచేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించిన స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాల సాధనకు బాటలు వేస్తాయని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) ఈఈ పి.శ్రీనివాస్, జిల్లా పరిశ్రమల అధికారి బి.సాంబయ్య, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, వన్ ఎర్త్-వన్ లైఫ్ ప్రతినిధులు ఏలూరి లీలా కుమారి, ఆయుష్ అధికారులు డా. వి.రాణి, డా. రామత్లేహి, డా. రత్నప్రియదర్శిని, యోగా ట్రైనర్లు సత్యనారాయణ, రామాంజనేయులు, రామ్‌కో, కేసీపీ, అల్ట్రాటెక్, బల్క్ డ్రగ్ ఇండస్ట్రీస్, ఐడీఏ కొండపల్లి, ఐడీఏ జగ్గయ్యపేట ప్రతినిధులు, నర్సింగ్ విద్యార్థినులు తదితరులు హాజరయ్యారు

# జిల్లాలో 2.60 లక్షల మొక్కలు నాటే సంకల్పంలో భాగస్వాములు కండి:జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ






**విజయవాడ, (ఆకాంక్ష న్యూస్)** హరితాంధ్రప్రదేశ్ లక్ష్యంలో భాగంగా జిల్లాలో ఈ ఏడాది వనమనోహత్సవం సందర్భంగా 2.60 లక్షల మొక్కలు నాటాలన్న సంకల్పంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని, పచ్చదనంతో కళకళలాడుతూ జిల్లాకు బ్రాండ్ ఇమేజ్‌ను తీసుకొచ్చేందుకు కృషిచేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) ఆధ్వర్యంలో నగరంలోని సత్యనారాయణపురంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని గురువారం కలెక్టర్ లక్ష్మీశ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యపడుతుందన్నారు. మారుతున్న వాతావరణ మార్పులతో పాటు సంప్రదాయ ఇంధన వనరులను అవసరానికి మించి వినియోగిస్తుండటం వల్ల విపరీతమైన కాలుష్యం ఏర్పడి ఎన్నో అనర్థాలకు దారితీస్తోందన్నారు. ముఖ్యంగా ప్రకృతి వైపరీత్యాలకు కారణం వాతావరణంలో సమతుల్యత దెబ్బతినడమేనన్నారు. ఇలాంటి పరిస్థితుల నుంచి దేశాన్ని రక్షించుకోవాలంటే మొక్కలు నాటి వాతావరణ కాలుష్యాన్ని అరికట్టడమేనన్నారు. ప్రతిఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షిస్తే చాలని.. దేశం పచ్చదనంతో విరాజిల్లుతుందన్నారు. జిల్లాలో ఈ ఏడాది వనమహోత్సవంలో 2 లక్షల 60 వేల మొక్కలను నాటాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పరంగా చేపట్టే కార్యక్రమాలకు ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. పట్టణాల్లో సాధ్యమైనంత మేరకు మొక్కలు నాటి సంరక్షించాల్సిన అవసరముందన్నారు. భూమిపైనే కాక భవనాలపై మిద్దెతోటలను పెంచినట్లయితే నగరాన్ని కాలుష్యం కోరలు నుంచి కాపాడుకోగలుగుతామన్నారు. మొక్కలు నాటి సంరక్షించేందుకు ముందుకు వచ్చే ప్రతిఒక్కరికీ అవసరమైన మొక్కలను అందించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉంటుందన్నారు. ర్యాలీలో కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) ఈఈ పి.శ్రీనివాస్, జిల్లా పరిశ్రమల అధికారి బి.సాంబయ్య, సేఫ్ ఎన్విరాన్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వెలగపూడి వెంకటేశ్వరరావు, వన్ ఎర్త్-వన్ లైఫ్ ప్రతినిధి ఏలూరి లీలా కుమారి, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, విద్యార్థినులు హాజరయ్యారు.

# రామాయంపేట కిషన్ తండాలో మద్యం నిషేధం...




**రామాయంపేట(ఆకాంక్ష న్యూస్):** రామాయంపేట మండలంలోని కిషన్ తండాలో మద్యం సేవనానికి, విక్రయానికి వ్యతిరేకంగా గ్రామస్తులు గట్టిగా కదిలారు. గురువారం పంచాయతీ కార్యాలయం వద్ద సమావేశమైన తండా ప్రజలు, తండాలో ఇకపై మద్యం తాగినా, అమ్మినా కఠిన చర్యలు తీసుకునేలా తీర్మానం చేశారు. మద్యం తాగితే పోలీస్ కేసు, అమ్మితే లక్ష రూపాయల జరిమానా విధించనున్నట్లు తీర్మానంలో స్పష్టం చేశారు.తండాలోని కొన్ని కిరాణా దుకాణాల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం వల్ల ఇళ్లగుళ్లు చెడిపోతున్నాయని, కుటుంబ కలహాలు ఎక్కువవుతున్నాయని అభిప్రాయపడ్డారు. మద్యం నిషేధానికి సంబంధించి తయారు చేసిన తీర్మాన పత్రాన్ని సర్పంచ్‌కు అందజేసిన గ్రామస్థులు, అనంతరం రామాయంపేట పోలీసులకు కూడా అందజేశారు.ఈ సందర్భంగా తండా మాజీ సర్పంచ్ సుభాష్ నాయక్‌తో పాటు ఇతర తండా నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. తండాలోని సమిష్టి చైతన్యం మరోసారి చాటిచెప్పిన ఈ చర్యకు స్థానికంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# హైదరాబాద్‌లో మంత్రి కొండా సురేఖకు అస్వస్థత, సచివాలయంలో కలకలం



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో కేబినెట్ సమావేశానికి వెళ్తుండగా దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. సచివాలయం ఆరో అంతస్తులో కాళ్లు తిరిగి నేలపై పడిపోయారు.ఈ ఘటనకు వెంటనే అక్కడి ఎమర్జెన్సీ వైద్య బృందం స్పందించి ఆమెకు ప్రథమ చికిత్స అందించారు. సమాచారం ప్రకారం, తక్కువ రక్తపోటు కారణంగా ఈ అస్వస్థత ఏర్పడిందని తెలుస్తోంది.ఈ విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆమె ఆరోగ్య స్థితిని వైద్యులతో సంప్రదించి, పరిస్థితి గురించి వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతంలో ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తూ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు.

# నల్లగొండ జిల్లా శాలిగౌరారం రోడ్డు ప్రమాదం



**నల్లగొండ (ఆకాంక్ష న్యూస్) :** నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలంలోని పెర్కకొండారం గ్రామ శివారులో నేషనల్ హైవేపై గురువారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి శాలిగౌరారం మండలంలో అర్వపెల్లి వైపు వెళ్తున్న కారు అదే దిశలో పోతున్న బైక్‌ను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు తీవ్ర గాయాలతో కిందపడిపోయారు. వెంటనే వారికి సహాయకులు సహాయం చేసి, గాయపడ్డ వారిని ఆస్పత్రికి తరలించారు. వారి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిరీక్షణలో ఉంది.ప్రాంత పోలీసులు ఈ సంఘటనపై దర్యాప్తు ప్రారంభించి, ప్రమాద కారణాలు తెలుసుకునేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

# జాయింట్ సబ్ రిజిస్టర్ విజయకాంత్ రావుపై అవినీతి ఆరోపణలు....

**చర్యలు తీసుకోవాలని డాక్యుమెంట్ రైటర్ల ఫిర్యాదు**



**ఆదిలాబాద్(ఆకాంక్ష న్యూస్) :** ఆదిలాబాద్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జాయింట్ సబ్ రిజిస్టర్ విజయకాంత్ రావుపై చర్యలు తీసుకోవాలని పట్టణంలోని డాక్యుమెంట్ రైటర్లు ఆదిలాబాద్ అదనపు కలెక్టర్ శ్యామల దేవికి ఫిర్యాదు చేశారు. పట్టణంలోని 59 సర్వే నంబర్ల భూములలో సరైన భూమి రికార్డులు లేకుండానే 80 ప్లాట్లపై అక్రమంగా రిజిస్ట్రేషన్‌లు జరిగాయని ఆరోపించారు. గతంలో కూడా ఆయన ఏజెన్సీ ప్రాంతమైన యాపలగూడలో పత్రాలు లేకుండా రిజిస్ట్రేషన్‌లు చేశారని తెలిపారు. రిజిస్ట్రేషన్ కార్యాలయం అవినీతికి కేంద్రం అయిపోయిందని, డబ్బులు లేకపోతే పనులు జరగడం లేదని డాక్యుమెంట్ రైటర్లు తెలిపారు. సిబ్బంది దళారులుగా మారి, ఇళ్ళు, భూములు కొనుగోలు చేస్తున్న వారి దగ్గర నుంచి డబ్బులు వసూలు చేస్తూ అక్రమాలు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇంతకుముందు కూడా అధికారులు ఫిర్యాదులను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జాయింట్ సబ్ రిజిస్టర్ విజయకాంత్ రావు సహా సిబ్బంది అక్రమాలపై రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత - ఎంపీ గోడం నాగేశ్



**ఆదిలాబాద్ జిల్లా(ఆకాంక్ష న్యూస్) :** పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నాగేశ్ పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తన సొంత గ్రామమైన జాతర్లలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూల మొక్కలు నాటారు. అనంతరం గ్రామంలోని వివిధ వీధుల్లో మండల నాయకులు, గ్రామస్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు, పంట పొలాల్లో మొక్కలు నాటాలని సూచించారు. పుట్టినరోజు, పెళ్లిరోజు వంటి ప్రత్యేక సందర్భాల్లో మొక్కలు నాటడం మంచి సంప్రదాయంగా కొనసాగాలని చెప్పారు. జాతర్ల గ్రామంలో ప్రతి ఇంటి వద్ద చెట్లు ఉండడం వల్ల గ్రామం మొత్తం ఆహ్లాదకర వాతావరణాన్ని పొందుతోందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, మాజీ జడ్పీటీసీ తాటిపల్లి రాజు, సహకార సంఘం చైర్మన్ వెంకన్న, అల్కే గణేష్, సూది నందు, అడ్వకేట్ రాములు, సూది వినాయక్, చంద్రకాంత్, వెంకటస్వామి, మాజీ సర్పంచ్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# టెంబి గ్రామంలో వర్షాకాల వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించిన డీఎంహెచ్‌వో



**ఆదిలాబాద్ (ఆకాంక్ష న్యూస్)** వర్షాకాలంలో ఉత్పన్నమయ్యే రకాల రోగాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి రాథోడ్ నరేందర్ సూచించారు. మండలంలోని టెంబి గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో మాట్లాడిన ఆయన, ఇంటి చుట్టూ ఉన్న మురికివాహినుల్లో నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. దోమల ఉత్పత్తిని తగ్గించేందుకు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నిల్వ నీటికి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సూచించారు. వర్షాకాలంలో బోర్లలోని నీటి రుచి, గుణనిల్వ మారుతుందని, తాగునీటి విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం శిబిరం నిర్వహణ తీరును పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి అలేఖ్య, ఆరోగ్య సిబ్బంది దివ్య, సుశీల, రాణి, రవీందర్, అభిషేక్, రవి, గాజుల రమేష్, విజయ, మంజుల తదితర ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# ట్రైన్ నుండి కింద పడిన వ్యక్తిని ప్రథమ చికిత్సతో కాపాడిన బ్లూకోల్ట్ సిబ్బంది...



పెద్దపల్లి జిల్లా ఓదెల మండల పరిధిలోని పోత్కపల్లి 29వ రైల్వే గేట్ సమీపంలో గురువారం విషాదం నెలకొంది. దానాపూర్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ నుండి గుర్తు తెలియని వ్యక్తి ప్రమాదవశాత్తు పడిపోవడంతో ఆయనకు తీవ్ర గాయాలపాలయ్యారు. వెంటనే సమాచారం అందుకున్న పొత్కపల్లి ఎస్సై డికొండ రమేష్ ఆదేశాల మేరకు బ్లూకోల్ట్ సిబ్బంది శంకర్, శివశంకర్‌లు ఘటనాస్థలికి చేరుకుని ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి తక్షణమే ప్రథమ చికిత్స అందించారు. అనంతరం 108 అంబులెన్స్ ద్వారా అతన్ని సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమయస్ఫూర్తితో స్పందించి, ప్రమాద స్థితిలో ఉన్న వ్యక్తిని చికిత్స కోసం ఆసుపత్రికి చేర్చిన బ్లూకోల్ట్ సిబ్బంది సేవలను పొత్కపల్లి ఎస్సై రమేష్ ప్రశంసించారు. స్థానిక గ్రామస్తులు కూడా వారిని అభినందిస్తూ ప్రశంసల వర్షం కురిపించారు. ఇటువంటి అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల చొరవ ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతోందని స్థానికులు అభిప్రాయపడ్డారు. జనజీవిత రక్షణలో బ్లూకోల్ట్ వ్యవస్థ మరింత ప్రభావవంతంగా పనిచేస్తోందని ఈ ఘటన మరోసారి రుజువైంది.

# ఆర్సీబీ విజయం సందర్భంగా వెయ్యి మందికి అన్నదానం చేసిన యువకుడు




**ఆదిలాబాద్ (ఆకాంక్ష న్యూస్) :** ఐపీఎల్ 18వ సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (%=జదీ%) జట్టు విజయం సాధించిన సందర్భంగా బజార్‌హత్నూర్‌కు చెందిన ఓ క్రికెట్ అభిమానుడు తన ఆనందాన్ని వినూత్నంగా వ్యక్తపరిచాడు. స్థానికంగా నివసిస్తున్న కొంగర్ల పటాస్‌కు చెందిన ప్రశీత్ అనే యువకుడు, ఆర్సీబీ ఫ్యాన్‌గా చెలామణీ అవుతున్నాడు. ఆర్సీబీ విజయం సాధించాలని కోరుకుంటూ గతంలో తిరుపతి, శబరిమలై, శ్రీకాళహస్తి, శ్రీశైలం ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేసిన ప్రశీత్, జట్టు విజయం తథ్యమైన అనంతరం మంగళవారం గ్రామంలో పెద్దపెద్దగా అన్నదాన కార్యక్రమం నిర్వహించాడు. ఈ కార్యక్రమంలో దాదాపు వెయ్యిమందికి భోజనం పెట్టి తన అభిమానాన్ని చాటుకున్నాడు. ఇతడి అనుసరణకు గ్రామ యువత పెద్ద ఎత్తున మద్దతు తెలిపారు. లక్ష్మణ్, సంతోష్, సాయి, రాము, పవన్, శేఖర్, సుకుమార్, హరి తదితరులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హరితాంధ్ర లక్ష్య సాధనలో భాగస్వాములుకండి

## రాష్ట్రంలో 29 శాతం ఉన్న పచ్చదనాన్ని 50 శాతం, జిల్లాలో 11 శాతం హరిత విస్తీర్ణాన్ని 33 శాతానికి పెంచుదాం

- రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు, జిల్లాలో 2 లక్షల 60 వేల మొక్కలను నాటి స్వర్ణాంధ్రను సాకారం చేద్దాం
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య మంత్రి, ఎన్‌టీఆర్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్



**విజయవాడ, (ఆకాంక్ష న్యూస్)** మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ ప్రజల జీవన ప్రమాణాలు పెంచే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేస్తున్నాయని వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం, వనమహోత్సవం -2025 కార్యక్రమాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో విజయవాడ రూరల్ కొత్తూరు తాడేపల్లి వద్ద నగరవనం వద్ద రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమం, జిల్లా ఇన్చార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్, స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ డా.జి లక్ష్మీశ మొక్కలను నాటారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మొక్కలు నాటుదాం. పర్యావరణాన్ని కాపాడుదాం. అనే వినాదంతో రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. మొక్కలను నాటి సంరక్షించడం ద్వారా పర్యావరణ సమతౌల్యత పాటు జీవన ప్రమాణాలు పెరుగుతాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో మొక్కలు నాటడం మాని చెట్లను నరికివేసేవారన్నారు. గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మొక్కలు నాటడాన్ని ప్రోత్సహిస్తున్నారన్నారు. కోవిడ్ సమయంలో ఆక్సిజన్ విలువను ప్రతి ఒక్కరు గుర్తించారని అన్నారు. ఒక చెట్టు తన జీవిత కాలంలో 50 నుండి వంద సంవత్సరాల కాలంలో రూ. 10 లక్షలు విలువైన ఆక్సిజన్ ప్రకృతికి అందిస్తుందన్నారు. వాతావరణంలో కార్బన్ డై ఆక్సైడ్ శాతాన్ని ఉష్ణోగ్రతను తగ్గిస్తాయన్నారు. పర్యావరణ సమతుల్యత లోపించడం వల్ల ప్రపంచవ్యాప్తంగా ప్రకృతి వైపరీత్యాలు సంభవించి వరదలు తుఫానులతో అపార నష్టాన్ని కలిగిస్తున్నాయన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెట్టును అమ్మతో పోలుస్తూ ఏక్ పేడ్ మా కే నామ్ (అమ్మ పేరుతో ఒక చెట్టు నాటండి) అని పిలుపునిచ్చారని గుర్తు చేశారు. చెట్లను పెంచడం వల్ల కలిగే లాభాలను మన పిల్లలకు నేర్పి వారిలో అవగాహన పెంచాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న 29 శాతం గ్రీనరీని స్వర్ణాంధ్ర విజన్ 2047 నాటికి 50 శాతం పెంచేలా పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతున్నామన్నారు. మొక్కలు నాటుదాం వాటిని సంరక్షిద్దాం అనే వినాదంతో హరిత విస్తీర్ణాన్ని పెంచి ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు అవుదామని మంత్రి సత్య కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు.

### వసంత గ్రీన్ ప్రాజెక్టును అమలుచేస్తున్నా: ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్..

స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ నేడు పర్యావరణ సమతౌల్యత దెబ్బ తినడం ద్వారా ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయన్నారు. బుడమేరుకు ఆకస్మిక వరదలు సంభవించి నష్టాన్ని కలిగించా యని ఉదహరించారు. పక్కృతిని దూరం చేయకుండా దగ్గరకు తీసుకుందాం అన్నారు. చెట్లను పెంచడం సామాజిక స్పృహగా భావించి ప్రకృతిని కాపాడుకుందాం అన్నారు. తాను ప్రకృతి ప్రేమికుడునని వసంత గ్రీన్ ప్రాజెక్ట్ పేరుతో పెద్దఎత్తున మొక్కలనునాటి సంరక్షిస్తున్నానని శాసనసభ్యులు అన్నారు.

### హరిత విస్తీర్ణాన్ని పెంచేందుకు కృషి: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ మానసిక వికాసానికి యోగాంధ్ర దోహదపడుతున్నట్లే పర్యావరణాన్ని కాపాడుకోవడానికి మొక్కలను నాటి పచ్చదనం పెంచుదామన్నారు. జిల్లాలో ప్రస్తుతం 11 శాతం ఉన్న గ్రీనరీని 33 శాతం పెంచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనిలో భాగంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పరిసరాలు, రహదారులకు ఇరుపక్కల, గ్రామపంచాయతీలు, అంగన్వాడీలు, దేవాలయాల ఆవరణలో అటవీ, పంచాయతీరాజ్, ఉపాధి హామీ శాఖల సమన్వయంతో ఈ ఏడాది 2 లక్షల 60 వేల మొక్కలను నాటేలా ప్రణాళిక రూపొందించుకుని అమలు చేస్తున్నామని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్డిఓ కావూరి చైతన్య, జిల్లా అటవీ శాఖ అధికారి జి. సతీష్, డిపిఓ పి.లావణ్య కుమారి, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, డ్వామా పీడీ ఎ.రాము, జిల్లా అటవీ శాఖ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కె.శ్రీనివాసుల రెడ్డి, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ పి.రాజు తదితరులు ఉన్నారు.

# సమస్యలు పరిష్కరిస్తాం...సౌకర్యాలు కల్పిస్తాం:విజయవాడ రుణాన్ని తీర్చుకుంటాం

## విజయవాడ రైల్వేస్టేషన్ అభివృద్ధికి రూ.850 కోట్లు:ఎంపీ.కేశినేని శివనాథ్

- త్వరలో ఆటోనగర్‌కు నీళ్ళు అందిస్తాం: ఎమ్మెల్యే గద్దె రామమోహన్
- 4వ డివిజన్‌లో రూ.70 లక్షల వ్యయంతో రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్



**పటమట, (ఆకాంక్ష న్యూస్)** విజయవాడ నగరంలోని అన్ని సమస్యలను పరిష్కరించడంతో పాటుగా ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించి విజయవాడ రుణాన్ని తీర్చుకుంటామని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. ఇప్పటికే నగరంలోని చాలా సమస్యలను పరిష్కరించామన్నారు. తూర్పు నియోజకవర్గంతో పాటుగా మూడు నియోజకవర్గాల్లోని సమస్యలను పరిష్కంచడానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. గురువారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 4వ డివిజన్ సెంట్రల్ ఎక్సైజ్ కాలనీలోని సుమారు రూ.70 లక్షల అంచానా వ్యయంతో చేపట్టిన వివిధ రోడ్ల నిర్మాణ పనులను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో తూర్పు నియోజకవర్గ పరిధిలోని కాలనీలను అభివృద్ధి చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. విజయవాడ రైల్వేస్టేషన్ అభివృద్ధికి రూ.850 కోట్లను మంజూరు చేయడానికి నీత్‌అయోగ్ ఆమోదం తెలపడం ఆనందంగా ఉందన్నారు. మూడు సంవత్సరాల్లో విజయవాడ రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేస్తామని, వచ్చే నెలలోనే రైల్వే స్టేషన్ అభివృద్ధికి టెండర్లు పిలుస్తారని చెప్పారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారికి సహాయాన్ని అందచేస్తున్న ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌ను తాను ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళుతున్నానని ఎంపీ కేశినేని శివనాథ్ చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హాయంలో విజయవాడ నగరంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. నిత్యం ఏదో ఒక ప్రాంతంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నామని చెప్పారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడానికి తమకు సమయం లేనంత సంఖ్యలో కూటమి ప్రభుత్వ హాయంలో అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు. విజయవాడ అంటే రాష్ట్ర రాజధాని నగరం అని అన్నారు. రైల్వేస్టేషన్ నిర్మాణానికి రూ.850 కోట్లు మంజూరు చేయించడం అంటే ఎంపీ కేశినేని శివనాథ్‌ను అభినందించాల్సిన విషయన్నారు. ఆటోనగర్‌కు నీళ్ళు ఇచ్చేందుకు కూడా ఎంపీ కేశినేని శివనాథ్ ప్రత్యేకంగా దృష్టి పెట్టారని త్వరలోనే ఆటోనగర్ వాసులు శుభవార్తను వింటారని చెప్పారు. మంచినీటి ధార మాదిరిగా విజయవాడ అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిధులను విడుదల చేస్తున్నారని చెప్పారు. విజయవాడ నగర అభివృద్ధికి డీపీఆర్ రూపోందించి ఇస్తే ఎన్ని వేల కోట్ల రూపాయలు అయినా మంజూరు చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హాయంలో విజయవాడ నగర అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని చెప్పారు. విజయవాడ నగర అభివృద్ధికి రూ.150 కోట్లు మంజూరు చేస్తున్నానని అసెంబ్లీలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటన చేశారే కాని ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదన్నారు. విజయవాడ నగరాన్ని అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇప్పటికే అధిక సంఖ్యలో నిధులు మంజూరు చేశారని, మరిన్ని నిధులను మంజూరు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నారని అన్నారు. విజయవాడ నగరంలో అన్ని సమస్యలను పరిష్కరించి,ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించి విజయవాడ నగరం రుణాన్ని తాము తీర్చుకుంటామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, పార్టీ నాయకులు చినుముల సురేష్, వెంకటేశ్వరరావు, యేర్నేని వ్యాస్, బొప్పన రామమోహన్‌రావు, సజ్జ బాబూరావు, మండవ వెంకటేశ్వరరావు, అనంత పద్మనాభ మూర్తి, కార్పొరేషన్ ఈఈ సామ్రాజ్యం, ఏఈ దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్దే లక్ష్యంగా పనిచేయటం నెట్టం రఘురామ్ అలవాటు.......

**విజయవాడ, (ఆకాంక్ష న్యూస్)** ఏ పదవి చేపట్టినా ఆ పదవికే వన్నె తెచ్చే నాయకుడు, ఏ పనిలోనైనా అభివృద్ధి సాధించటమే లక్ష్యంగా పనిచేసే బహుముఖ ప్రజ్ఞాశాలి మాజీ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ అంటూ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ కొనియాడారు. బందరు రోడ్డులోని కె.డి.సి.సి.బి కార్యాలయంలో గురువారం కృష్ణ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ గా నెట్టెం రఘురామ్ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ కె.డి.సి.సి.బి కార్యాలయంలో నెట్టెం రఘురామ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. చైర్మన్ గా నెట్టెం నాయకత్వంలో కె.డి.సి.సి.బి మరింత వృద్ధిలోకి రావాలని ఎంపీ కేశినేని శివనాథ్ ఆకాంక్షించారు. నెట్టెంకు స్వఛ్చాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ కూడా శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు బొమ్మసాని సుబ్బారావు,జంపాల సీతారామయ్యలతో పాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# ప్రకృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి:మంత్రి కొల్లు రవీంద్ర

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మంగినపూడి బీచ్ వద్ద మొక్కలు నాటిన మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ.....






**మచిలీపట్నం, (ఆకాంక్ష న్యూస్)** ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి ప్రకృతి పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు.బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని ఉదయం మంగినపూడి బీచ్ వద్ద జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఇతర అధికారులతో కలిసి మొక్కలను నాటారు. అమ్మ కోసం ఒక మొక్క (ఏక్ పెడ్ మా కే నామ్) నినాదంతో మంత్రి తన మాతృమూర్తి కొల్లు సౌభాగ్యవతి, జిల్లా కలెక్టర్ వారి తల్లి కేజీ మంజులదేవి, జాయింట్ కలెక్టర్ వారి తల్లి వేదవతి శర్మ పేర్ల మీద వారు మొక్కలను నాటారు. అనంతరం మానవహారం నిర్మించి ఆకు పచ్చని ఆశయాలతో స్వచ్ఛ హరితాంధ్ర అభివృద్ధికి తోడ్పడుతానని.. అంటూ మంత్రి అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. అక్కడ నుండి మంగినపూడి బీచ్ ప్రవేశ ద్వారం వరకు నడుస్తూ మొక్కలను నాటుదాం.ప్రకృతిని కాపాడుదాం అంటూ నినాదాలు చేసుకుంటూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ పిలుపుమేరకు హరితాంధ్రప్రదేశ్ లక్ష్యం మేరకు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం మనిషి మొక్కలను నరికేస్తున్నాడని, దాని కారణంగా భూఉష్ణతాపం పెరిగిపోవడం, భూగర్భ జలాలు తరిగిపోవడం, తద్వారా ప్రకృతి సమతుల్యత దెబ్బ తినడంతో మానవ మనుగడకే అది ముప్పుగా మారిందన్నారు. అలాంటి విపత్కర పరిస్థితులను తప్పించడానికి, ప్రకృతిని పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఒక్కరు వారి తల్లుల పేరు మీద మొక్కలను నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా తీర ప్రాంతంలో ఉన్న మడ అడవులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, ప్రకృతి వైపరీత్యాల సమయంలో సముద్రపు ఉప్పెన తాకిడికి భూమి కోతకు గురికాకుండా రక్షణగా నిలబడి అవి మనలను కాపాడుతాయని, వాటిని నరకనివ్వకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి బాగుంటేనే మనిషి బాగుంటాడని, వాతావరణంలో జీవి మనుగడ సాగించడానికి, అభివృద్ధి చెందడానికి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. ప్రకృతిని సమతుల్యం చేయడంలో ముఖ్య పాత్ర పోషించే చెట్లను విరివిగా పెంచవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. కేవలం ప్రపంచ పర్యావరణ దినోత్సవం రోజున మాత్రమే మొక్కలను నాటి మన బాధ్యతను విస్మరించకుండా, పర్యావరణవేత్తలు సుందర్లాల్ బహుగుణ, సాలుమరద తిమ్మక్క, వంగారి మాథాయ్ వంటి ప్రకృతి ప్రేమికులను స్ఫూర్తిగా తీసుకొని మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని కోరారు. జిల్లా తరఫున ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ శాఖ వసతి గృహాలతో పాటు ఖాళీ ప్రదేశాలు ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటేలా చర్యలు చేపట్టినట్లు ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారణ, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించడం వంటి కార్యక్రమాల ముఖ్య ఉద్దేశం ప్రకృతిని పరిరక్షించడంలో భాగమేనని, అదే క్రమంలో బాధ్యతగా మొక్కలను నాటి సంరక్షించటం కూడా దీనిలో ముఖ్య భాగమని అన్నారు. స్వచ్ఛమైన పర్యావరణాన్ని భావితరాలకు అందించేందుకు సమిష్టిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ సత్యనారాయణ, డ్వామా పీడీ ఎన్వీ శివ ప్రసాద్ యాదవ్, అటవీ శాఖ అధికారిణి సునీత, బందరు డీఎస్పీ చప్పిడి రాజా, కూటమి నాయకులు బండి రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, తహసిల్దార్ హరనాథ్, బ్రహ్మ కుమారీలు తదితరులు పాల్గొన్నారు.



# పి-4 మార్గదర్శిల నమోదులో బాపట్ల జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచింది



**బాపట్ల, (ఆకాంక్ష న్యూస్)** పి-4 మార్గదర్శిల నమోదులో బాపట్ల జిల్లా 60 శాతం పురోగతి సాధించి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పి-4, యోగాంధ్ర, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలపై అనుబంధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లతో గురువారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. మార్గదర్శిలతో గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహించి పి-4 అమలుపై ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ చెప్పారు. ఇప్పటి వరకు మూడు వేలమంది మార్గదర్శిలు పి-4లో నమోదైనట్లు చెప్పారు. బంగారు కుటుంబాలను మార్గదర్శిలు ఎంపిక చేసుకోవడం, దత్తత చూసుకోవడంపై అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ఎంపీడీవో, తహసిల్దార్, డిప్యూటీ ఎంపీడీవో, డిప్యూటీ తహసిల్దార్, వెలుగు ఏపీఎంలు కమిటీగా ఏర్పడి సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ ప్రక్రియను క్షేత్రస్థాయిలో అమలు చేసే బాధ్యత మండల స్థాయి అధికారులపై ఉందన్నారు. ముందుగా ఏడాది వార్షికాదాయం రూ.50 లక్షలకు మించి, చట్టబద్ధంగా పన్ను చెల్లించే వారినే మార్గదర్శిలుగా నమోదు చేయాలన్నారు. ముందస్తుగా బంగారు కుటుంబాలకు అవసరతలు, సహాయం ఎలా కావాలో, ఎలాంటి సహాయం కోరుతున్నారో గుర్తించి, మార్గదర్శిలతో అనుసంధానించాలన్నారు. తద్వారా మార్గదర్శిలు ఎలా సహాయం చేస్తున్నారో, బంగారు కుటుంబాలకు అవసరతలు తీరుతున్నాయా, మరి ఏదైనా అవసరం ఉందేమో అనే అంశాలపై దస్త్రాలలో పొందుపరచాలన్నారు. అలాగే మార్గదర్శిలు, బంగారు కుటుంబాలను అనుసంధానిస్తూ గ్రామ స్థాయిలో వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేయాలన్నారు. బల్లికురవ, జెపంగులూరు మండలాలలో నూరు శాతం మార్గదర్శిల నమోదు పూర్తి చేయడంపై సదరు అధికారులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.యువ జనాభా పెరుగుదల కొరకు ఏపీలో పిల్లలను కనడంపై రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ప్రజాభిప్రాయ సేకరణ లక్ష్యాలను చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. భారత్ జిడిపి ఏడు శాతం ఉండటంతో ప్రపంచంలోనే నాల్గొవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందన్నారు. ఈ నేపథ్యంలో సంపదను సమకూర్చుకోవడానికి యువత కొరత ఉందన్నారు. అందుకే పిల్లల జననాల నిష్పత్తి పెరగాలన్నారు. తొమ్మిది ప్రశ్నలతో ప్రజాభిప్రాయాన్ని సేకరించడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. జిల్లా నుంచి రెండు లక్షల మంది ప్రజల అభిప్రాయాలు తెలియపరిచేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయాల స్థాయిలో లక్ష్యాలు నిర్దేశించి అభిప్రాయాలను వెల్లడించేలా పర్యవేక్షించాలన్నారు. ప్రజాభిప్రాయం మేరకు ప్రభుత్వ విధివిధానాలకు రూపకల్పన చేయనున్నట్లు వివరించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా మడ అడవుల మొక్కలు నాటడానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జులై నెలలో బాపట్ల జిల్లాకు రానున్నారని కలెక్టర్ చెప్పారు. ఐటిసి కంపెనీ 80,000 మొక్కలను ఉచితంగా పంపిణీ చేస్తుండగా, ఆ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి పాల్గొంటారన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడానికి 70 కిలోమీటర్ల బాపట్ల తీర ప్రాంతం వెంబడి మడ అడవుల మొక్కలను పెంచాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. 2029 సంవత్సరం నాటికి 30% పచ్చదనం పెరగడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. జిల్లాలో 3,300 హెక్టార్లలో మొక్కలు నాటాలని లక్ష్యం కాగా, అందులో 2,300 హెక్టార్లలో ఉద్యాన వన మొక్కలు నాటాలన్నారు. ఈ నేపథ్యంలో అటవీశాఖ నర్సరీల ద్వారా 4.13లక్షల మొక్కలు సిద్ధంగా ఉంచామన్నారు. సముద్రతీర ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా 86 వేల ఎకరాలలో కేవలం మడ అడవుల మొక్కలు నాటాలని కేంద్రం మార్గ నిర్దేశం చేసిందన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలలో బాపట్ల జిల్లా నుంచి 5.24 లక్షల మంది ప్రజలు సభ్యులుగా నమోదయాలని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు మరొక 70 వేల మందిని సభ్యులను చేర్చాలని ఆదేశించారు. యోగాంధ్ర కార్యక్రమాలలో బాపట్ల జిల్లా ఏడో స్థానంలో నిలిచిందన్నారు. ప్రతి గ్రామంలో యోగాంధ్ర ర్యాలీలు ఈనెల ఆరవ తేదీన నిర్వహించాలని సూచించారు. ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లాలన్నారు. ఇప్పటివరకు 111 మంది ట్రైనర్లకు సమర్థంగా శిక్షణ ఇచ్చామన్నారు. మరో 79 మందిని ఎంపిక చేసి త్వరగా శిక్షణ పూర్తి చేయాలన్నారు. 2,800 ప్రాంతాలలో శిక్షణ నిర్వహించే వేదికలను ఎంపిక చేసినట్లు వివరించారు. అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని ఆయన పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో సిపిఓ శ్రీనివాసరావు, డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్, డ్వామా పిడి విజయలక్ష్మి, సమగ్ర శిక్ష అభియాన్ ఏపీసి నాగిరెడ్డి, డిఇఓ పురుషోత్తమరావు, పాల్గొన్నారు.



# ఘోర రోడ్డు ప్రమాదం ఏడుగురు యాత్రికుల మృతి



**మధ్యప్రదేశ్ఆకాంక్ష న్యూస్) :** మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని రేవా జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఏడుగురు యాత్రికులు ప్రాణాలు కోల్పోయారు. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ విషాద సంఘటన గురువారం తెల్లవారుజామున జాతీయ రహదారి-30 లోని సోహాగి లోయ వద్ద చోటు చేసుకుంది.ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు చెందిన ఎనిమిది మంది యాత్రికులు గంగా నదిలో పవిత్ర స్నానం చేసి ఆటోలో తిరిగి స్వస్థలాలకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఓ లారీ ఒక్కసారిగా అదుపు తప్పి ఆటోపైకి దూసుకెళ్లి బోల్తా పడింది. దీంతో ఆటో పూర్తిగా నుజ్జునుజ్జయి, అందులో ప్రయాణిస్తున్న ఏడుగురు యాత్రికులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతన్ని సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను వెలికితీశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతుల వివరాలు ఇంకా బయటపడాల్సి ఉంది.ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. యాత్రకు వెళ్లిన వారంతా ఒక్కసారిగా ప్రాణాలు కోల్పోవడం కుటుంబ సభ్యులకు తీరని విషాదాన్ని మిగిల్చింది.

# పరిగి పట్టణంలో పర్యావరణ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలు...




**పరిగి,(ఆకాంక్ష న్యూస్):** కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు తమ వంతు పాత్ర పోషించాలని పరిగి మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పరిగి పట్టణంలోని పలు వార్డుల్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ వెంకటయ్య మాట్లాడుతూ, “వేసే ప్రతి అడుగు కాలుష్య నివారణకు ముందడుగు” అనే నినాదంతో ప్రజల్లో చైతన్యం కల్పించామన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెట్ల ప్రాముఖ్యత, పరిశుభ్రత, తడి%-%పొడి చెత్త వేర్పాటు, మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి సహకరించే విధానం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. ప్రస్తుతం నిషేధితమైన ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలను అప్రమత్తం చేస్తూ, అందర్నీ కాలుష్య నియంత్రణలో భాగస్వాములుగా చేయడమే లక్ష్యంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా స్థానికులకు మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నరేష్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, మెప్మా సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి పేరిట మొక్కలు నాటండి..



**పెద్దపల్లి(ఆకాంక్ష న్యూస్) :** పర్యావరణ పరిరక్షణను వ్యక్తిగత బాధ్యతగా భావిస్తూ ప్రతి ఒక్కరు తమ తల్లిపేరుతో ఒక్క మొక్కనైనా నాటాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పిలుపునిచ్చారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో ‘ఏక్ పెడ్ మాకే నామ్’ కార్యక్రమాన్ని కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్, డీసీపీ కరుణాకర్ కూడా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, ముఖ్యంగా కలెక్టరేట్ సిబ్బంది తమ ఇళ్లలో పూర్తిగా ప్లాస్టిక్‌ను నివారించాలన్నారు. అలాగే చెత్తను వేరుగా విభజించాలి, రీసైక్లింగ్‌కు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజలలో మార్పు రావాలంటే అది మన నుంచే ప్రారంభం కావాలి” అని కలెక్టర్ అన్నారు. అనంతరం కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆవరణలో ప్లాస్టిక్ ఏరి వేత కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమ ముగింపు సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు సంబంధించి ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి శ్రీనివాసులు, కలెక్టరేట్ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖకు స్వల్ప అస్వస్థత

**హైదరాబాద్,జూన్5(ఆకాంక్ష ):** తెలంగాణ దేవాదాయశ్శాఖ మంత్రి కొండా సురేఖ గురువారం స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. సచివాలయంలో మంత్రి కళ్లు తిరిగి పడిపోయారు. ఉదయం నుంచి ఆహారం తీసుకోకపోవడంతో ఆమె పడిపోయారు. ఏమి తినకపోవడంతోనే మంత్రికి షుగర్ లెవెల్స్ పెరిగాయి. వెంటనే మంత్రి సురేఖ వ్యక్తిగత సిబ్బంది అప్రమత్తమయ్యారు. మంత్రి సురేఖకు వ్యక్తిగత సిబ్బంది ఆహారం తెచ్చిఇచ్చారు. ఆహారం తీసుకోవడంతో మళ్లీ తేరుకున్నారు కొండా సురేఖ. కేబినేట్ మావేశానిక వెళుతుండగా ఈ ఘటన జరిగింది. గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరుగనుంది. ఈ సమావేశంలో పాల్గొనడానికి మంత్రులు వచ్చారు. ఈ క్రమంలోనే కొండా సురేఖ అస్వస్థతకు గురయ్యారు. సచివాలయంలో అస్వస్థతకు గురైన మంత్రి కొండా సురేఖను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు పరామర్శించారు. ఆమె ఆరోగ్యపరిస్థితిపై సీఎం, మంత్రులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సచివాలయంలో కేబినెట్ సమావేశం ప్రారంభమైంది.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అటవీశాఖ ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమం



**ఏటూరునాగారం(ఆకాంక్ష న్యూస్) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా ఏటూరునాగారం అభయారణ్య పరిధిలోని మేడారం, ఇతర పర్యాటక ప్రాంతాల్లో అటవీశాఖ అధికారులు ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టారు. అడవిలో పర్యటించిన సందర్శకులు నిర్లక్ష్యంగా వదిలివేసిన పాలిథిన్ కవర్లు, వాటర్ బాటిల్స్, ఇతర ప్లాస్టిక్ వ్యర్థాలను అధికారులు భారీగా సేకరించారు. వన్యప్రాణులకు హాని కలగకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకున్నట్టు రేంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్ తెలిపారు. సేకరించిన ప్లాస్టిక్ ను బస్తాల్లో నింపి ట్రాక్టర్ ద్వారా అడవి వెలుపలికి తరలించారు. పచ్చని అడవిని పరిరక్షించి, పర్యాటకులకు ఆహ్లాదకరంగా మిగిలించాలనే ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్టు ఆయన వివరించారు. పర్యాటకులు అడవిలో బస చేస్తూ ప్లాస్టిక్ ఉత్పత్తులను వదిలేస్తున్న దృశ్యాలు కనిపించడంతో, వారికి ప్లాస్టిక్ మాలిన్యంపై అవగాహన కల్పించారు. అడవిలో ఎలాంటి వ్యర్థాలను వదిలేయరాదని సూచించడంతోపాటు, సిగరెట్ తాగడం వంటివి మానుకోవాలని హెచ్చరించారు. వేసవి కాలంలో అగ్నిప్రమాదాల అవకాశాలు అధికంగా ఉన్నందున పర్యాటకులు జాగ్రత్తగా వ్యవహరించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు భాగస్వామ్యమయ్యారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు పిలుపునిచ్చారు.

## ఉత్తమ పర్యావరణ పనితీరు అవార్డు వరించిన కోరుట్ల మున్సిపాలిటీ



**జగిత్యాల జిల్లా(ఆకాంక్ష న్యూస్) :** అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) ప్రకటించిన అవార్డుల్లో జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపాలిటీ ఘనంగా చోటు దక్కించుకుంది. హైదరాబాద్‌లో గురువారం నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపాలిటీ లి"ఉత్తమ పర్యావరణ పనితీరు అవార్డు"లిను అందుకుంది. ఈ అవార్డును రాష్ట్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, టీజీపీసీబీ చైర్మన్ గుగ్లావత్ రవి చేతుల మీదుగా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్ అందుకున్నారు. పట్టణంలోని ఇంటింటా చెత్త సేకరణ, వెహికల్ ట్రాకింగ్ సిస్టం, తడి చెత్తతో ఎరువు తయారీ, డీఆర్సీసీ సెంటర్ ద్వారా చెత్తను తడి%-%పొడి చెత్తగా వేరు చేసి రీసైక్లింగ్ చేయడం, ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దడంపై మున్సిపాలిటీ చేపట్టిన చర్యలు అధికారులు పరిశీలించి, అవార్డు కోసం ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ స్పందిస్తూ, "ఈ అవార్డు %వత్అతీవ% మున్సిపాలిటీ సిబ్బంది కృషికి, ప్రజల సహకారానికి గుర్తింపు"గా అభివర్ణించారు. ముఖ్యంగా తడి%-%పొడి చెత్త వేరు చేయడం, నిషేధిత ప్లాస్టిక్ నివారణలో ప్రజల చొరవే మాకు ప్రోత్సాహమని పేర్కొన్నారు. కోరుట్ల మున్సిపాలిటీ ఈ అవార్డుతో మరోసారి పర్యావరణ పరిరక్షణలో తనదైన ప్రత్యేకతను చాటిందని స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## రైతు సదస్సులను సద్వినియోగం చేసుకోండి



**మెదక్ జిల్లా(ఆకాంక్ష న్యూస్) :** భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామాల్లో నిర్వహిస్తున్న రైతు సదస్సులను సద్వినియోగం చేసుకొని భూ సమస్యలపై దరఖాస్తులను అందించాలని తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి రైతులకు సూచించారు. గురువారం వెల్దుర్తి మండలంలోని హస్తాల్‌పూర్, ఏదులపల్లి గ్రామాల్లో తహసీల్దార్ బాలలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ రాజేశ్వరీల ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సదస్సులను ఆర్డీవో జయచంద్రారెడ్డి స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులు అందించిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం ఆర్డీవో వారితో మాట్లాడారు. "ఏవైనా భూ సమస్యలు ఉన్న రైతులు రైతు సదస్సుల్లో దరఖాస్తు చేస్తే వాటిని తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ పరిధిలో పరిష్కరించలేనిపక్షంలో ఉన్నతాధికారులకు నివేదించడం జరుగుతుంది," అని ఆయన తెలిపారు. ఈ సదస్సుల్లో ఆర్ఐ నర్సింగ్‌యాదవ్‌తో పాటు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత....



**రామగిరి. పెద్దపల్లి (ఆకాంక్ష న్యూస్) :** పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలో విస్తృతంగా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో "అమ్మ పేరు మీద ఒక మొక్క" కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు, ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలన్న సందేశాన్ని ప్రజలకు విస్తృతంగా చేరవేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బద్రి శైలజ రాణి మాట్లాడుతూ %-% "పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత. ఒక్కొక్కరు బాధ్యతగా మెలుగుతే భవిష్యత్ తరాలకు మంచి జీవన వాతావరణాన్ని అందించగలం. మొక్కలు నాటి వాటిని కాపాడటమే కాక, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి" అని అన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో రోడ్ల వెంట వాడేసిన ప్లాస్టిక్ గ్లాసులు, బాటిల్స్, ప్లేట్లు వదిలిపెట్టవద్దని, వాటి వల్ల పరిసరాలు మలినమవుతున్నాయని చెప్పబడింది. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ ఉమేష్, టిఏ అఖిల, సీఓ సత్యనారాయణ, అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ నిర్వహణ కూటమిప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం : మాజీమంత్రి ప్రత్తిపాటి



**చిలకలూరిపేట ,(ఆకాంక్ష న్యూస్)** నిరుద్యోగులకు న్యాయంచేస్తామన్న వాగ్దానాన్ని సాధ్యం చేసిన ఘనత చంద్రబాబు, మంత్రి లోకేశ్ లదే .- మంత్రి లోకేశ్ దూరదృష్టి, ప్రణాళికతో ఆగస్ట్ నాటికి విధుల్లో చేరనున్న 16,347 మంది కొత్త ఉపాధ్యాయులు ఏ ళ్ల తరబడి అమలుకు నోచుకోని మెగా డీఎస్సీ నిర్వహణకు మార్గం సుగమమైంది. కూటమిపార్టీల ఎన్నికల హామీ ఆచరణ సాధ్యం కానుంది. ఉపాధ్యాయ అర్హత పరీక్షలకు సన్నద్ధమవుతున్న లక్షలాది నిరుద్యోగుల కలలు సాకారం కానున్నాయి. నేడు జరిగే మెగా డీఎస్సీ ఆన్ లైన్ పరీక్ష నిర్వహణకు అధికారయంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. ఉపాధ్యాయ పోస్టులైన ఎస్జీటీ, పీఈటీ, స్కూల్ అసిస్టెంట్, టీజీటీ, పీజీటీ సహా మొత్తం 16,347 పోస్టుల భర్తీకి కీలకమైన ఆన్ లైన్ పరీక్షలకు పాఠశాల విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ నెల 6 నుంచి వచ్చేనెల 6 వరకు ఏపీ డీఎస్సీ 2025 జరగనున్న అన్నిపరీక్షలు సక్రమంగా సకాలంలో నిర్వహించి, ఆగస్ట్ రెండోవారానికల్లా కొత్త టీచర్లకు నియామకపత్రాలు అందించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నియామక ప్రక్రియకు సబంధించి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3,53,598 మంది అభ్యర్థులు మొత్తం 5.67 దరఖాస్తులు సమర్పించినట్టు ఇప్పటికే పాఠశాల విద్యాశాఖ వెల్లడించింది. ఎన్నాళ్లుగానో పరీక్షలకు సన్నద్ధమవతున్న లక్షలాది అభ్యర్థులు నేడు జరిగే ఆన్ లైన్ పరీక్షను సమర్థవంతంగా పూర్తిచేయాలి. ఒత్తిడి, ఆందోళన లేకుండా ప్రశాంతంగా పరీక్ష పూర్తిచేసి, తర్వాత జరిగే అన్ని పోటీ పరీక్షలను విజయవంతంగా ముగించాలని ఆశిస్తున్నా. విద్యాశాఖ మార్గదర్శకాల ప్రకారం అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకొని, నిబంధనల ప్రకారం పరీక్ష పూర్తిచేయాలి. లోకేశ్ ప్రణాళిక దూరదృష్టి వల్లే ప్రశాంతంగా మెగా డీఎస్సీ నిర్వహణ తమ ఆశలు ఆకాంక్షలు గ్రహించి, వాటిని నిజం చేయడానికి కూటమిప్రభుత్వం ఎంతో కృషిచేసిందనే వాస్తవాన్ని డీఎస్సీ అభ్యర్థులు గ్రహించాలి. డీఎస్సీ నిర్వహణకు ఉన్న అడ్డంకులు, ప్రతిబంధకాలను తొలగించేందుకు విద్యార్థి.. ఉపాధ్యాయ సంఘాలతో లోకేశ్ పలుమార్లు చర్చించారు. న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవచూపేలా అధికారయంత్రాంగానికి సరైన దిశానిర్దేశం చేశారు. గత పాలకుల మూర?పు నిర్ణయాలతో గాడితప్పిన రాష్ట్ర విద్యావ్యవస్థను నిలబెట్టేందుకు, విద్యార్థులు.. ఉపాధ్యాయుల ఆలోచనలకు అనుగుణంగా సత్రవర్తన, క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యాబోధనే లక్ష్యంగా మంత్రి లోకేశ్ ఎంతో కృషి చేశారు. రాష్ట్ర విద్యారంగం దేశానికే ఆదర్శంగా నిలిచేలా వినూత్న సంస్కరణలు అమలుచేశారు. పది, ఇంటర్ ఫలితాలు మనమిత్ర యాప్ లో అందుబాటులోకి తీసుకొచ్చారు. గత ప్రభుత్వం అనాలోచితంగా ఇచ్చిన జీవో 117కు ప్రత్యామ్నాయ జీవో విడుదల చేయాలని అధికారుల్ని ఆదేశించారు. విద్యాకిట్లపై ప్రభుత్వ చిహ్నాలు నాయకుల బొమ్మలకు స్థానం లేకుండా చేశారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పేరిట ఆయన చిత్రం మాత్రమే ముద్రించిన కిట్ల పంపిణీ సకాలంలో పూర్తి చేయాలని మంత్రి లోకేశ్ ఇప్పటికే అధికారులకు సూచించారు. కూటమిప్రభుత్వం విద్యార్థులకు అందించే కిట్లలో పాఠ్యపుస్తకాలు, రాతపుస్తకాలు, నిఘంటువు, వర్క్ బుక్స్, యూనిఫామ్, బెల్టులు, బూట్లు ఉండనున్నాయి. కిట్ల పంపిణీతో పాటు తరగతులు, పాఠశాలల నిర్వహణలో కూడా లోకేశ్ తనదైన ముద్ర వేశారు. విద్యార్థుల ఆలోచనలు, వారి భవిష్యత్ గురించి తప్ప మరే ఆలోచనలవైపు మళ్లకుండా సరికొత్త బోధనకు శ్రీకారం చుట్టనున్నారు. పాఠశాలలు పున: ప్రారంభమయ్యే నాటికి విద్యాకిట్లు అన్నీ విద్యార్థులకు అందించేలా విద్యాశాఖాధికారుల్ని మంత్రి లోకేశ్ అప్రమత్తం చేశారు. ఆగస్ట్ లో నిర్వహించబోయే వివిధ రాష్ట్రాల విద్యామంత్రుల కాంక్లేవ్ ను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలన్న పట్టుదలతో లోకేశ్, అన్నిశాఖల అధికారులకు ఇప్పటికే కీలకసూచనలు చేయడం జరిగింది. అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో స్పష్టంచేశారు

# మసులా బీచ్ ఫెస్టివల్ లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన యాంటీ డ్రోన్ సిస్టం వాహనం

**మచిలీపట్నం ఖ్యాతి దేశమంతా మార్మోగిపోవటంలో మన బెల్ కంపెనీ ఉద్యోగుల కృషి ఎంతో ఉందని అని పర్యాటకులు గొప్పగా ఫీలవుతున్నారు.**



**మచిలీపట్నం, (ఆకాంక్ష న్యూస్)** మన ఊరు పండుగ మనందరి పండగ నినాదంతో ఈనెల 6 నుండి 8 తేదీ వరకు మచిలీపట్నం మంగినపూడి సముద్ర తీరం వద్ద నిర్వహిస్తున్న మసులా బీచ్ ఫెస్ట్ -2025 లో ఒక విశిష్ట అతిథి వాహనం (యాంటీ డ్రోన్ సిస్టం) కొలువు తీరింది. యాంటీ డ్రోన్ సిస్టంను పర్యాటకులు ఆసక్తిగా తిలకిస్తున్నారు. యాంటీ డ్రోన్ సిస్టం పనితీరును తెలుసుకొని ఆశ్చర్య చకితులు అవుతున్నారు. ఆపరేషన్ సింధూర్ విజయంలో మన మచిలీపట్నం పేరు సగర్వంగా నిలపటంలో బెల్ కంపెనీ తోడ్పాటు ఉందని తెలుసుకుని గర్వంగా ఫీల్ అవుతున్నారు. ఆపరేషన్ సింధూర్ లో భాగంగా యాంటీ డ్రోన్ సిస్టం మన దేశ సరిహద్దుల్లో మోహరింపజేశారు. ఈ యాంటి డ్రోన్ సిస్టం మన దేశ సైనికుల అమ్ములపొదిలో కీలక అస్త్రమై తన ప్రతాపాన్ని చూపాయి. ఆపరేషన్ సింధూర్ దెబ్బకు పాకిస్తాన్ దేశం కకావికలమై మన దేశ సరిహద్దు లోని సైనిక స్థావరాలు, గ్రామాలు, జనవాసాలపై డ్రోన్లతో దాడులకు తెగబడుతున్న సమయంలో మన మచిలీపట్నం బెల్ రూపొందించిన యాంటీ డ్రోన్ సిస్టం వాటిని సమర్థవంతంగా నేల కూల్చటం తో మన సైనికులు పై చేయి సాధించటంలో తోడ్పాటు ను అందించాయి. ఈ యాంటీ డ్రోన్ల గురించి మరింత సమాచారం విపులంగా తెలుసుకున్నవారు ఔరా అని ఆశ్చర్య చకితులు అవుతున్నారు. మచిలీపట్నం, నిమ్మలూరు బెల్ యూనిట్లలో తయారైన యాంటీ డ్రోన్ సిస్టమ్స్ నూటికి నూరు శాతం సమర్థవంతంగా పనిచేసి తమ సత్తా చాటుకున్నాయి. యాంటీ డ్రోన్ సిస్టం రెండు రకాలుగా తన పనితీరును ప్రదర్శిస్తుంది. వాటిలో మొదటిది సాఫ్ట్ కిల్, రెండవది హార్డ్ కిల్.. సాఫ్ట్ కిల్ అంటే ప్రత్యర్థి దేశం ఉపయోగించిన డ్రోన్ల సిగ్నల్స్ ను అడ్డుకొని వాటంతటవే టార్గెట్ గుర్తించలేక కూలిపోయే విధంగాఫు చేయటం. మరొకటి హార్డుకిల్ అంటే హై బీమ్ లేజర్ కిరణాలను ఉపయోగించి ఫైరింగ్ చేసి శత్రుదేశం డ్రోన్లను కూల్చివేయటం జరుగుతుంది. మచిలీపట్నం బెల్ తయారుచేసిన యాంటీ డ్రోన్ సిస్టం లో ఉపయోగించిన పరికరాలు బెంగుళూరు, హైదరాబాదు, పూణే లలోని బెల్ యూనిట్ల నుండి తీసుకువచ్చి తుది రూపు ఇచ్చారు. వాటి పనితీరును పలు దశల్లో పరీక్షించి నూటికి నూరు శాతం సమర్థత చూపే విధంగా సిద్ధం చేశారు. తుది పరీక్షల అనంతరం 23 యాంటీ డ్రోన్ సిస్టం లను మచిలీపట్నం బెల్ కంపెనీ వారు సైనిక దళానికి అందజేశారు. వాటిని సైనికులు మన దేశ సరిహద్దుల్లో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. మచిలీపట్నం బెల్ యూనిట్లో వరల్డ్ క్లాస్ లెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ ఉండగా నిమ్మలూరు బెల్ యూనిట్ లో యాంటి డ్రోన్ సిస్టం లు తయారు చేస్తున్నారు. మచిలీపట్నం ఖ్యాతి దేశమంతా మార్మోగిపోవటంలో మన బెల్ కంపెనీ ఉద్యోగుల కృషి ఎంతో ఉందని అని పర్యాటకులు గొప్పగా ఫీలవుతున్నారు.

# యువతకు నైపుణ్యాభివృద్ధి లో శిక్షణ అందిస్తాం బూరుగుపల్లి శేషారావు, చైర్మన్, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ.



**మంగళగిరి,(ఆకాంక్ష న్యూస్)** రాష్ట్రంలో అర్హులైన ప్రతి యువతకు నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించి, సమాజంలో ఆత్మవిశ్వాసంతో వారు ముందుకు సాగేలా చేయడమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (%ఘ్రాూాణజ%) లక్ష్యమని రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు తెలిపారు. తాడేపల్లిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (%ఘ్రాూాణజ%) చైర్మన్ గా బూరుగుపల్లి శేషారావు గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం చైర్మన్ శేషారావు మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర ఏ 2047 విజన్ కు అనుగుణంగా, ప్రభుత్వ, పరిశ్రమ మరియు విద్యా రంగాలు సమన్వయంతో పనిచేస్తాయన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్, మహిళల కోసం ప్రత్యేక నైపుణ్య కార్యక్రమాలు, గ్రామీణ యువత కోసం డిజిటల్ ఇంటర్న్ షిప్ మొదలైన కార్యక్రమాలను అమలు చేయనున్నామన్నారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ ప్రజాహిత పాలన విధానం, ఈ సంస్థ పనితీరుకు మార్గదర్శకంగా ఉంటాయన్నారు. వారి మార్గనిర్దేశత్వంలో పనిచేస్తూ, యువతకు శిక్షణను అందించుట ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. సమానత్వాన్ని కల్పించే లక్ష్యంతో మహిళలు, గ్రామీణ యువత మరియు టెక్నాలజీకి దూరంగా ఉన్నవారందరికి ఇంటింటికీ నైపుణ్యం తీసుకెళ్లేలా ప్రత్యేక కార్యాచరణ రూపొంది స్తామన్నారు. నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ శేషారావును వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఎండి మరియు సీఈవో జీ. గణేష్ కుమార్, కార్యనిర్వాహక సంచాలకులు (%జుణ%), సలహాదారులు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, పరిశ్రమల భాగస్వాములు మరియు విద్యా రంగానికి చెందిన ప్రముఖులు అభినందించారు

# మసులా బీచ్ ఫెస్టివల్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం:జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ.

## ఎస్పీతో కలిసి ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ డీకే బాలాజీ...



**మచిలీపట్నం, (ఆకాంక్ష న్యూస్)** మచిలీపట్నం మంగినపూడి బీచ్ వద్ద నేటి నుండి ప్రారంభమయ్యే మసులా బీచ్ ఫెస్టివల్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. బుధవారం సాయంత్రం జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావుతో కలసి మంగినపూడి బీచ్ వద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. బీచ్ ముఖ ద్వారం వద్ద 80 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేస్తున్న గేట్ వే ఆఫ్ అమరావతి ఐకాన్, నూరు అడుగుల జాతీయ పతాకం, రహదారి మార్గంలో కలంకారి వస్త్రాలు ఫ్లెక్సీలు, జలచరాల ఆకృతులు, కయాకింగ్, బీచ్ కబడ్డీ, బీచ్ వాలీబాల్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గురువారం ఉదయం అమరావతి ముఖద్వారం స్వాగత తోరణం ప్రారంభానికి, జాతీయ పతాకం ఆవిష్కరణకు, మధ్యాహ్నం జల క్రీడల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. వైద్య శిబిరాలను వైద్యులు, కావల్సిన మందులతో ఏర్పాటు చేశామన్నారు. అగ్నిమాపక వాహనం, అంబులెన్స్ ఏర్పాటు చేశామన్నారు. సముద్రంలో ఆడుకునే వారికి ఎలాంటి ప్రమాదం సంభవించకుండా లో టైడ్, హై టైడ్ తో గుంజలు నాటి బారికేడ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గజ ఈతగాళ్లను, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచామన్నారు. జాతీయ స్థాయి కయా కింగ్ క్రీడలను తొలిసారిగా మంగినపూడి బీచ్ లో నిర్వహిస్తున్నామని, 25 రాష్ట్రాల నుంచి 25 జాతీయ స్థాయి క్రీడాకారుల బృందాలు పాల్గొంటున్నాయన్నారు. అలాగే జాతీయ స్థాయి బీచ్ కబడ్డీ పోటీలకు సంబంధించి 20 క్రీడా బృందాలు పాల్గొంటున్నాయన్నారు. రాష్ట్ర స్థాయి బీచ్ వాలీబాల్ పోటీలలో ఎనిమిది పురుషుల బృందాలు, నాలుగు మహిళా బృందాలు పాల్గొంటున్నాయన్నారు. జిల్లా ఎస్పీ గంగాధరరావు మాట్లాడుతూ మసులా బీచ్ ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రమాదాలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. వాహనాల రాకపోకలకు కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఒకవైపు దారి మళ్లింపు ఏర్పాట్లు చేశామన్నారు. ఈ పర్యటనలో మెప్మా పీడీ సాయిబాబు, ఆర్డీఓ కె స్వాతి, డీఎస్డీఓ ఝాన్సీ లక్ష్మి, తహశీల్దారు హరినాథ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# రైతులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా దిల్లీలో అఖిల భారత రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశం. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

**దిల్లీ/ ఏలూరు, జూన్ 05, (ఆకాంక్ష న్యూస్)** వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రైతులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా దిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా సమావేశ మందిరంలో అఖిల భారత రైతు సంఘం ఆధ్వర్యంలో 'వాతావరణ మార్పులు – రైతుల పురోగాభివృద్ధి' అంశంపై గురువారం జరిగిన సమావేశానికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మహేష్ కుమార్ మాట్లాడుతూ రైతులు ఇప్పటి నుంచే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) వినియోగంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఖచ్చితమైన వాతావరణ సూచనలు అందించడం, సీజన్ వారీగా పంట ఎంపికకు మార్గనిర్దేశం, పురుగు మందులను సిఫార్సు, పంట సమయాలను అంచనా వేయడానికి ఏఐ దోహదం చేస్తుందని ఎంపీ తెలిపారు. ఏఐ వినియోగం ద్వారా తక్కువ పెట్టుబడితో ఆశాజనకంగా పంట దిగుబడులు సాధించడానికి వీలు కల్పిస్తుందని ఎంపీ పేర్కొన్నారు. రైతులు ఆధునిక సాంకేతిక వ్యవసాయ పద్ధతులు అవలంబించడం ద్వారా పెట్టుబడులు ఖర్చు తగ్గించుకునే వీలుందని ఎంపీ వెల్లడించారు. కేంద్ర, రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వాలు వ్యవసాయ రంగంలో వస్తున్న సాంకేతికతను అందిపుచ్చుకునేలా ప్రోత్సహిస్తుందని ఎంపీ స్పష్టం చేశారు. పురుగు మందుల పిచికారి వంటి



అవసరాలకు రాయితీపై డ్రోన్లు మంజూరు చేస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. ప్రతి రైతు కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను స్వీకరించడానికి ప్రభుత్వం మార్గనిర్దేశం చేస్తుందని, ఏఐ ఆవిష్కరణ ప్రస్తుతం అనుకూలంగా ఉందని, వ్యవసాయానికి బలమైన, మరింత స్థిరమైన భవిష్యత్తును రూపొందిస్తుందని ఎంపీ మహేష్ కుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన తనకు రైతుల సమస్యల పట్ల అవగాహన ఉందని, ఈ సమస్యలకు సాంకేతిక వినియోగం పరిష్కారం చూపుతుందని తెలిపారు.

# మనకు ఆక్సిజన్ అందించే చెట్లను మనం సంరక్షించుకోవాలి:గద్దె రామ్మోహన్ తూర్పు నియోజకవర్గం

## 10,160 మొక్కలను మూడు నెలల వ్యవధిలో నగరం లో నాటబోతున్నాం- ధ్యానచంద్ర హెచ్ఎం, కమిషనర్, విజయవాడ నగర పాలక సంస్థ




**(ఆకాంక్ష న్యూస్)** మనకు ఆక్సిజన్ అందించే చెట్లను మనం కాపాడుకోవాలి అని అన్నారు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో లయోలా కాలేజ్ రోడ్డు లో జరిగిన ప్రపంచ పర్యదిన పర్యావరణ దినోత్సవ వేడుకల్లో తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవం లో భాగంగా ఈ సంవత్సరం ప్రధాన అంశం "ప్లాస్టిక్ పెను భూతాన్ని తరిమేద్దాం". నగరాన్ని కాలుష్య నగరంగా ఉంచాలంటే ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని ప్లాస్టిక్లను డ్రైనేజీలో పార వేయకూడదని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, మనకు ఆక్సిజన్ అందించే మొక్కలను మనం సంరక్షించుకోవాలని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి పర్యావరణహితమైన వస్తువులైన గుడ్డ సంచులు, కర్ర బ్యాగులు, జ్యూట్ బ్యాగులు లాంటివి వాడాలని, ప్లాస్టిక్ వ్యర్ధాలను సైడ్ డ్రైనేజీల్లో పారెస్తే అవి నగరంలో ఉన్న కాలువలను కలుషితం చేస్తున్నాయి కాబట్టి ప్లాస్టిక్ వ్యర్థాలను డ్రైనేజీలో పారి వేయకూడదని ప్లాస్టిక్ని పూర్తిగా నిషేధించే దిశగా అడుగులు వేయాలని అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం మాట్లాడుతూ విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఇప్పటివరకు 27 కిలోమీటర్ల వరకు ఎవెన్యూ ప్లాంటేషన్ ఉందని, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వీటిని పెంచి నగరంలో 10,160 మొక్కలను నాటి ఎవెన్యూ ప్లాంటేషన్ను 55 కిలోమీటర్ల వరకు పొడిగించబోతున్నామని తెలిపారు. మొక్కలను కేవలం నాటడమే కాకుండా వాటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలు కూడా ప్రపంచ పర్యావరణాన్ని దినోత్సవాన్ని పురస్కరించుకొని వారి బాధ్యతగా మొక్కలను నాటడమే కాకుండా ప్రతి ఒక్కరూ వాటిని సంరక్షించుకొని, నీరు పోసి, వాటి నుంచి వచ్చే ఆక్సిజన్ మనకు ఎంతగానో మేలు చేస్తుందని మనం విడిచే వాయువు కార్బన్డయాక్సైడ్ అవి పీల్చి కాలుష్యాన్ని తగ్గిస్తుందని తెలిపారు. నగర పరిధిలో ప్రతి నియోజకవర్గంలో ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన కల్పించడమే కాకుండా "ఫ్యాబ్రిక్ ఇన్- ప్లాస్టిక్ అవుట్" స్టాల్స్ ని ఏర్పాటు చేశారని, శ్రీ కనకదుర్గమ్మ గుడి, పూల మార్కెట్, కాళేశ్వర రావు మార్కెట్, వీఎంసి ప్రధాన కార్యాలయం, కేదారేశ్వరపేట పండ్ల మార్కెట్, సాంబమూర్తి రోడ్ రైతు బజార్, పటమట రైతుబజార్ వద్ద ఈ స్టాల్స్ ని ఏర్పాటు చేసి ప్రజల వద్ద నుండి ప్లాస్టిక్ ని సేకరించి వారికి పర్యావరణహితమైన సంచులను పంచుతున్నామని తెలిపారు. పశ్చిమ నియోజకవర్గంలో హెచ్ బి కాలనీ కరెంట్ ఆఫీస్, సెంట్రల్ నియోజకవర్గం పాయకాపురం చెరువు వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జాస్తి సాంబశివరావు, ముమ్మనేని వెంకటప్రసాద్, చెన్నుపాటి ఉషారాణి, అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) డాక్టర్ డాక్టర్ చంద్రశేఖర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యూసీడి) పి.వెంకట్ నారాయణ, జోనల్ కమిషనర్ కే షమీ, ఇంచార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జీ సామ్రాజ్యం, మెప్మా ఎ.ఎం.డి కే. ఎన్. వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

**పౌర సంబంధాల అధికారి**
**విజయవాడ నగరపాలక సంస్థ**

## కలెక్టరేట్లో మొక్కలు నాటిన జాయింట్ కలెక్టర్.....

**మచిలీపట్నం, (ఆకాంక్ష న్యూస్) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ కాంపౌండ్ లో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పర్యవరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అందుకే ప్రభుత్వం పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టిందని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జాయింట్ కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.చంద్రశేఖర రావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జే.జ్యోతి, కలెక్టరేట్ పరిపాలన అధికారి సిహెచ్.వీరాంజనేయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత....



**రామగిరి. పెద్దపల్లి (ఆకాంక్ష న్యూస్) :** పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలో విస్తృతంగా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో "అమ్మ పేరు మీద ఒక మొక్క" కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు, ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలన్న సందేశాన్ని ప్రజలకు విస్తృతంగా చేరవేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో బద్రి శైలజ రాణి మాట్లాడుతూ %-% "పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత. ఒక్కొక్కరు బాధ్యతగా మెలుగుతే భవిష్యత్ తరాలకు మంచి జీవన వాతావరణాన్ని అందించగలం. మొక్కలు నాటి వాటిని కాపాడటమే కాక, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి" అని అన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో రోడ్ల వెంట వాడేసిన ప్లాస్టిక్ గ్లాసులు, బాటిల్స్, ప్లేట్లు వదిలిపెట్టవద్దని, వాటి వల్ల పరిసరాలు మలినమవుతున్నాయని చెప్పబడింది. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ ఉమేష్, టిఏ అఖిల, సీఓ సత్యనారాయణ, అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు. సహకరించిన వారందరికీ ఎంపీడీవో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కాటారం గ్రామ పంచాయతీలో పర్యావరణ దినోత్సవం వేడుకలు...



**కాటారం(ఆకాంక్ష న్యూస్) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కాటారం గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం నాడు ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ప్లాస్టిక్ నిషేధంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గ్రామంలో ర్యాలీ నిర్వహించగా, పంచాయతీ కార్యాలయం వద్ద మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో గౌరవ యంపీడీవో గారు, యంపీవో, పంచాయతీ కార్యదర్శి, పీఆర్వో పద్మలత, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, వీవోఏలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ర్యాలీలో భాగంగా పర్యావరణ పరిరక్షణపై నినాదాలు చేస్తూ గ్రామంలోని ప్రధాన వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్లాస్టిక్ వినియోగం మానుకోవాలని గ్రామస్థులకు సూచించారు. మొక్కలు నాటడం వలన భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించవచ్చని తెలిపారు.పర్యావరణ పరిరక్షణపై గ్రామస్థుల్లో చైతన్యం కలిగించేలా కార్యక్రమం నిర్వహించినందుకు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు

## మానవత్వానికి చిరునామా



**ఓదెల. పెద్దపల్లి (ఆకాంక్ష న్యూస్) :** బాల్యమిత్రుడి అనర్ఘ స్నేహాన్ని జీవితాంతం గుర్తు చేసుకుంటూ, అతని కుటుంబానికి అండగా నిలిచారు ఓదెల మండలానికి చెందిన మాజీ విద్యార్థులు. ఇది మనిషితనాన్ని చాటిచెప్పే ఉదాహరణగా నిలిచింది.పొత్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-2003 విద్యా సంవత్సరంలో చదువుకున్న ఎనగందుల రాజు ఇటీవల మల్లయ్యపల్లె గ్రామంలో గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందాడు. తన మృతి తీరని విషాదాన్ని మిగిల్చినప్పటికీ, బాల్యంలో రాజుతో కలిసి చదువుకున్న మిత్రులు మాత్రం తమ మిత్రుడి కుటుంబాన్ని ఆదుకోవడమే కాదు, మానవతా విలువలకు కొత్త అర్థాన్ని ఇచ్చారు.రాజు కుమార్తె ఉన్నత విద్యాభ్యాసం కోసం స్నేహితులంతా కలిసి రూ. 25,000 ఆర్థిక సహాయంగా అందించారు. ఈ ఉదాత్త కార్యక్రమంలో మేడిదుల రవి, గుండ్లపల్లి శ్రీనివాస్, వంగ కుమార్, గడ్డం ఉపేందర్, ఐలయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.ఈ ఘటన మిత్రత్వం అంటే కేవలం పాఠశాలలో ముగిసిపోయే అనుబంధం కాదని, జీవితాంతం నిలిచే మానవ సంబంధమని చాటి చెప్పింది. ఒకరి బాధను మరొకరు పంచుకోవడం ద్వారా సమాజాన్ని సానుకూలంగా మారుస్తున్న ఈ యువకులు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.

## గొట్టిపర్తి భాస్కర్ కు అంతర్జాతీయ అవార్డ్




**యాదగిరిగుట్ట(ఆకాంక్ష న్యూస్) :** అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇండో -యూకే గ్రీన్ బయో డైవర్ సిటీ అడ్వకేట్ క్స్ లెన్స్ అవార్డు - 2025 ను ఎస్.వీ.ఎన్ డిజిటల్ స్కూల్ వ్యవస్థాపకులు గొట్టిపర్తి భాస్కర్ గురువారం తెలంగాణ, ఏపీ రాష్ట్రాల బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ చేతుల మీదుగా అందుకున్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని హయగ్రీవ వేద పాఠశాల ఆవరణలో జరిగిన నవగ్రహ వన ప్రతిష్టా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని అవార్డును అందజేశారు. ఎకో ప్రమోటర్ గా గొట్టిపర్తి భాస్కర్ చేస్తున్న సేవలను గుర్తించిన ఈసీజీ ఇండో యూకే గ్రీన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. గత 30 సంవత్సరాలుగా ఎస్.వీ.ఎన్ విద్యా సంస్థ ద్వారా వేలాది మొక్కల నాటడంతోపాటు ప్రస్తుతం ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షునిగా ఆయన విశేష సేవలందిస్తున్నారని కొనియాడారు. గొట్టిపర్తి భాస్కర్ మొక్కలను నాటడంలోనూ, మొక్కలను నాటి సంరక్షించడంలోనూ విశేషమైన కృషి చేశారని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐఏఎస్ అధికారి లక్ష్మీకాంతం, ఈసీజీ ఇండో యూకే అధ్యక్షులు డాక్టర్ రవీందర్ కార్యదర్శి మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు.